
2వ పేజీలో..

# సన్న బియ్యం ప్రారంభ పండుగలో ప్రజలంతా పాల్గొనాలి

**- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

మేళ్లచెరువు మార్చి 29 ప్రభాతవార్త


సన్న బియ్యం ప్రారంభ పండుగలో ప్రజలంతా పాల్గొనాలని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మేళ్లచెరువులోగల శ్రీకస్తూరి వెంకటేశ్వర



# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 30, మార్చి 2025 | 16 పేజీలు





# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు..

# సర్వం సిద్ధం




**హుజూర్నగర్ (గరిడేపల్లి), మార్చి 29, ప్రభాతవార్త :** హుజూర్నగర్ పట్టణానికి నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తుండటంతో అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. దీనికోసం ప్రభుత్వ యంత్రాంగం అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతా సిద్ధం చేశారు. సభా ప్రాంగణాన్ని రాజీవ్ ప్రాంగణంగా నామకరణం చేశారు. రెండు రోజులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గత మూడు రోజులుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తో పాటు జిల్లా ఎస్పీ నరసింహ, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి హుజూర్నగర్ సి ఐ చరమందరాజు పట్టణంలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు అన్ని కార్యక్రమాలను అవసరమైన ఏర్పాట్లను

**ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు**

- 1500 మంది పోలీస్ బలగాలతో పహారా
- ప్రజలు వాహనదారులు పోలీసులకు సహకరించాలి
- సభ ప్రాంగణానికి అన్ని మార్గాల్లో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు
- జిల్లా ఎస్పీ నర్సింహ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

2 లో..



2 లో..

సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను

# పూర్తిచేయాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త మార్చి 29

సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్, నల్గొండ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ జె. శ్రీనివాస్ , ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును తనిఖీ చేశారు. 2014లో 38 కోట్ల రూపాయలతో ఈ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మంజూరు అయిందని, ఇప్పటివరకు పనులు పూర్తి కాకపోవడం బాధాకరమని అన్నారు. నల్గొండ పట్టణంలో దాదాపు 80 శాతం ఇండ్లు ఎస్టిపి కనెక్షన్లు కలిగి ఉన్నాయని, ముఖ్యంగా వెంకటేశ్వర కాలనీ,



# నూతన ఆశయాలు అంకురింపజేసే పండుగ

# ఉగాది

- పంచాంగ శ్రవణం నిర్వహణ
- షడ్రుచుల ఉగాది పచ్చడి కి ప్రాధాన్యత
- విశాల విశ్వాన్ని సృష్టించిన బ్రహ్మదేవుడు
- శాలివాహన చక్రవర్తి పట్టాభిశక్తుడైన రోజు
- నేడు ఉగాది పర్వదినం

**తెలుగు సంవత్సరం ఆరంభం**

ప్రభాతవార్త, నడిగూడెం,( సూర్యాపేట)

ఆంగ్ల సంవత్సరం జనవరి 1న ప్రారంభమవుతుంది. తెలుగు సంవత్సరాది ఉగాది రోజున ప్రారంభమవుతుంది. ఎక్కువగా తెలుగు సంవత్సరాదికి ప్రాధాన్యత ఇస్తారు. తెలుగు సంవత్సరాలు 60 ఉన్నాయి. ఈ సంవత్సరాలే ఒకదాని తర్వాత మరొక పేరుతో వస్తుంటాయి. ఇంగ్లీష్

2వ పేజీలో..



16వ పేజీలో..

# ఇంకా.. అసంపూర్తిగానే..

**భువనగిరి, ప్రభాతవార్త :** కోట్లాది రూపాయలు వెచ్చించి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు శిలాఫలకాలకే పరిమితం అవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో నేతలు మారుతున్నా ... జిల్లా ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదని కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గుత్తేదారుల నిర్లక్ష్యం ... అధికారుల అలక్ష్యం ... భూ సేకరణలో అంతులేని జాప్యంతో

16వ పేజీలో..

- -నిధుల లేమితో ఆగిన పనులు
- -స్థలసేకరణలకే పరిమితమైన 100 పడకల ఆసుపత్రి
- -కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- -కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న నిర్లక్ష్యం
- -టెండర్లకే పరిమితం అవుతున్న ఇరిగేషన్ నిధులు
- -ముందుకు సాగని సంక్షేమ అభివృద్ధి పనులు
- -సాగదీతపై ఇంకెన్నాళ్ళో..?

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు... సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే నరసింహ శనివారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ అన్ని రక్షణ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, మార్గాలను, సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను, హెలిపాడ్ ప్రదేశాన్ని పరిశీలించినట్లు తెలిపారు. 1500 పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సభకు వచ్చే వాహనాల తో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ జామ్ జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వాహనాల మ, వాహనాల పార్కింగ్ ప్రణాళిక చేసినట్లు చెప్పారు. సభ ప్రాంగణానికి చేరుకునే విధంగా అన్ని మార్గాలలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభకు వచ్చేవారు తమ వాహనాలను ఆయా మార్గాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, పోలీసుల సూచనలు పాటించాలని ఆయన కోరారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, హుజూర్నగర్ సిఐ చరమందరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం తదితరులు ఉన్నారు

### సీఎం కార్యక్రమం వివరాలు

ఉగాది పర్వదినమైన ఆదివారం రోజు హుజూర్నగర్ పట్టణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి రానున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్నగర్ పట్టణానికి సాయంత్రం 5.45 నిమిషాలకు చేరుకుంటారు.

హెలికాప్టర్ ద్వారా వస్తున్న ముఖ్యమంత్రి మొదట రామస్వామి గుట్ట వద్ద ల్యాండ్ అవుతారు.

5.45 నిమిషాల నుంచి 6.05 నిమిషాల వరకు హౌసింగ్ కాలనీలో 200 సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను ఆయ సందర్శించనున్నారు.

అక్కడ నుంచి 6.15 నిమిషాలకు రాజీవ్ ప్రాంగణంలోని బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకుంటారు.

బహిరంగ సభ వేదికపై సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తారు.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.

7.30 నిమిషాలకు ముఖ్యమంత్రి కార్యక్రమం ముగుస్తుంది.

అనంతరం రోడ్డు మార్గాన హైదరాబాద్ చేరుకుంటారు.



## సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

రాఘవేంద్ర కాలనీ లాంటి అన్ని కాలనీలకు ఎస్టీపి కనెక్షన్ ఉందని, తక్కిన ఇండ్లకు కూడా ఎస్టీపీ కనెక్షన్లు ఇస్తామని ,అందువలన రానున్న 25, 30 రోజుల్లో ఎస్ టి పి నిర్మాణం పూర్తిచేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పూర్తి చేయడంతో పాటు, చుట్టూ గార్డెన్ ఏర్పాటు చేయాలని, మొక్కలు నాటించాలని, టైల్స్, పెయింటింగ్ వంటి వాటన్నింటినీ ఏర్పాటు చేయాలని చెప్పారు. నర్సప్పగూడ వద్ద ఇంకా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మరో ఎస్టిపి నిర్మాణాన్ని చేపట్టనున్నామని, ఇందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ జిల్లాలో ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి పనులను తాము చేపట్టబోమని ఆయన స్పష్టం చేశారు. ఎస్ టి పి నిర్మాణంలో జిల్లా కలెక్టర్ తో పాటు, ప్రత్యేక అధికారి చొరవ తీసుకొని ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా పునరుద్ఘాటించారు.నల్గొండ పట్టణ కేంద్రం నడిబొడ్డున ఉన్న ఎన్జీ కళాశాల మైదానంలో హరితహారం మొక్కలు నాటించాలని, గార్డెన్ ఏర్పాటు చేయాలని, కళాశాల మైదానంలోఎవరు చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, ఎవరైనా చెత్త వేస్తే జరిమానా విధించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో ఫ్లైఓవర్లకు పెయింటింగ్ వేయించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అనంతరం మంత్రి ఛాయా సోమేశ్వర దేవాలయం వెనక వైపు ఉన్న డై సింగ్ కుంట రోడ్డును, అక్కడ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మహాశివరాత్రి సందర్భంగా పచ్చల సోమేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే వాహనాల పార్కింగ్ అభివృద్ధి కై స్థలాన్ని పరిశీలించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,పబ్లిక్ హెల్త్,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## నూతన ఆశయాలు అంకురింపచేసే పండుగ ఉగాది

(మొదటి పేజీ తరువాయి..)

నెలలకు, తెలుగు మాసాలకు ఎంతో తేడా ఉంటుంది. ఇంగ్లీష్ నెలలను జనవరి, ఫిబ్రవరి అని పిలిస్తే తెలుగు నెలలను చైత్రము, వైశాఖము, జేష్టం, ఆషాడం తదితర పేర్లతో పిలుస్తుంటారు. సంవత్సరాలను కూడా ఇంగ్లీషు, తెలుగులో వేరువేరుగా పిలుస్తుంటారు. తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఉగాది పర్వదినానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తారు. తెలుగు సంవత్సరాది ఉగాది తోనే నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతారు. నేడు ఉగాది పర్వదినం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు జరుపుకోనున్నారు. ఈ మేరకు ఆలయాలను ముస్తాబు చేశారు. పంచాంగ శ్రవణం నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. తెలుగు సంవత్సరాది రోజున పంచాంగ శ్రవణం నిర్వహించటం ఆనవాయితీ. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ జాతక చక్రాలను తెలుసుకుంటారు. వేద పండితులు ఆయా గ్రామాలలో పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహించి కొత్త సంవత్సరంలో జరిగే మంచి, చెడులకు సంబంధించి పూర్తి వివరాలను తెలియజేస్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవిస్తారు. ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం. జన్మ ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటి రోజు కావున ఉగాది అయింది. మరో విధంగా చెప్పాలంటే యుగం అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షణాయనం అనబడే ద్వయ సంయుతం యుగం కాగా ఆ యుగానికి ఆది ఉగాది అయింది. భారతీయ సాంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి రోజు అంటే ఉగాది రోజు సృష్టి జరిగిందని పురాణం ప్రకారం చెప్తుంటారు. ఉగాదికి అధికారిక పేరు యుగాది. ప్రతి సంవత్సరం మార్చిలో కొన్నిసార్లు ఏప్రిల్ లో కొన్నిసార్లు ఉగాది పర్వదినం వస్తుంది. అధికారికంగా జరుపుకునే ఆరు పండుగలలో ఇది ఒక పండుగ. హిందూ సామ్రాజ్య దినోత్సవం, మకర సంక్రాంతి, విజయదశమి, గురు పూర్ణిమ, రక్షాబంధన్ మహోత్సవం అధికారిక పండుగల్లో ఉన్నాయి. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావతా రి ధారైన విష్ణువు వేదాలను బ్రహ్మకప్పగించిన శుభ తరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం ఉగాది ఆచరణలోకి వచ్చిందని పురాణాలు చెబుతుంటాయి. చైత్ర శుక్ల పాడ్యమి రోజు విశాల విశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించినదుని సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా చెప్తారు. శాలివాహన చక్రవర్తి చైత్ర శుక్ల పాడ్యమి రోజే పట్టాభిశక్తుడై తన శౌర్య పరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా బాసిల్లిన కారణంగా ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరించబడుతుందని చారిత్రక వృత్తాంతం. జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని కల్పించి మానవాళిలో నూతన ఆశయాలను అంకురింపజేసే శుభదినం ఉగాది. శిశిర రుతువు ఆకురాలు కాలం. శిశిరం తర్వాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయ మానంగా ఉంటుంది. కోయిలలు కుహు కుహు అని పాడుతాయి. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం ప్రారంభమవు తున్నందున అదే రోజు కొత్తగా పనులు ప్రారంభించటం పరిపాటి. వేకువజామున లేచి గృహాలు వాకిళ్లు శుభ్రం చేసుకుంటారు. గృహాల గుమ్మాలకు మామిడి తోరణాలను కట్టి అలంకరిస్తారు. తలంటి స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైనది. షడ్రుచుల సమ్మేళన ము ఉగాది పచ్చడి. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు రుచులు కలిసిన ఉగాది పచ్చడి తెలుగువారి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి ప్రతి ఒక్కరికి తెలియజేస్తుంది. ఈ పచ్చడికి చెరకు అరటి పండ్లు మామిడికాయలు వేప పువ్వు చింతపండు జామకాయలు బెల్లం వాడుతారు. హిందువులకు అత్యంత శ్రేష్టమైన పండుగ ఉగాది. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో ఘనంగా జరుపుకుంటారు. ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క పేరుతో ఈ పండుగను పిలుస్తుంటారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో ఉగాదిగా పిలిస్తే తమిళనాడులో పుత్తాండు పేరుతో మలయాళీలు విషు, సిక్కులు వైశాకి, పేర్లతో పిలుస్తుంటారు. భారతదేశంలో చైత్ర వైశాఖ మాసాలను వసంత రుతువు గానే లెక్కిస్తారు. భవిష్య పురాణంలో యుగాదులను గూర్చిన వర్ణన కూడా సంవత్సరాది వైవిధ్యాన్ని ధ్రువపరుస్తాయి. కృతయుగం వైశాఖ తృతీయనాడు త్రేతా యుగం కార్తీక నవమినాడు ద్వాపరయుగం అశ్వీజ త్రయోదశినాడు కలియుగం పాల్గున పౌర్ణమి రోజు పుట్టినట్లు కృష్ణుడు ధర్మరాజుకు చెప్పినట్లు వీటిని యుగాదులు అంటారని పేర్కొన్నారు. ఉగాది రోజున వేప పువ్వు పచ్చడి పంచాంగ శ్రవణం మిత్ర దర్శనం గోపూజ ఏరువాక అనబడే ఆచారాలు పాటిస్తారు. నేడు విశ్వ వసు నామ సంవత్సరానికి ప్రజలు స్వాగతం పలకనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రధాన ఆలయాల్లో, ఇతర ఆలయాల్లో ఉగాది వేడుకలు ఘనంగా భక్త శ్రద్ధలతో జరగనున్నాయి. పంచాంగ శ్రవణం నిర్వహణకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సూర్యాపేటలో పిల్లలమర్రి దేవాలయము, సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, సంతోషిమాత తదితర దేవాలయాలలో వేడుకలు ఘనంగా జరగనున్నాయి. అదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయము, నార్కెట్పల్లి పట్టణంలోని దేవాలయాల్లో, యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రంలో ఉగాది వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యే లు, ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు ముందస్తుగానే ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

త్రిపురారం, ప్రభాతవార్త:



" పేద ప్రజలే దేవుళ్ళు... సమాజమే దేవాలయం" అనే ప్రాతిపదికన ప్రజా ఆమోదంతో ఏర్పడిన తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ము వ్వా అరుణ్ కుమార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా ప్రజా నాయకుడు ఎన్టీఆర్1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి 9 నెలల్లో అధికారం చేపట్టారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమ కొరకు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సబ్బు బలరాంరెడ్డి, వెంకన్న, శ్రీనివాస్ తదితరులున్నారు.

## సన్న బియ్యం ప్రారంభ పండుగలో ప్రజలంతా పాల్గొనాలి

కళ్యాణ మంటపంలో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మం త్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి మాట్లాడుతూ అందరితో సన్నబియ్యం అన్నం తినిపించేందుకు 30వ తేది ఆదివారం హుజూర్నగర్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేతుల మీదుగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించే సన్నబియ్యం పండుగలో పార్టీలతో నిమిత్తం లేకుండా నియోజకవర్గంలోని ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పేద కుటుంబాలకు మేలు చేయడమే ప్రధాన ఆశయమని, పేదలందరి ఇండ్లలో సన్నబియ్య ం అన్నంను తినిపించాలనే ప్రేమతో దేశం లో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉగాది పండుగ రోజు నుంచి సన్నబియ్య ం పేదలందరికీ అందించే కార్య క్రమాన్ని ప్రారంభించడం చా లా సంతోషంగా, చాలా ఆనందంగా ఉన్నదని, పార్టీ రహితంగా సన్నబియ్యం పండుగలో ప్రతి ఒక రు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోనే అత్యంత ప్ర తిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పండుగ నిర్వహిస్తున్నామని, భారతదేశం అంతా తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందని హర్షధ్వానాల మధ్య అన్నా రు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు కొట్టె పద్మ సైదేశ్వరరావు,గాయం గోపిరెడ్డి,చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి,కాకునూరు భాస్కర్రెడ్డి,నరాల కొండారెడ్డి,మంజు నాయక్, శెట్టి రామచంద్రరావు,చాగంరెడ్డి శంభిరెడ్డి,ఐరిగెల రామకృష్ణారెడ్డితోపాటు మేళ్లచెరువు, చింతలపాలెం,మఠంపల్లి మండలాల అన్ని గ్రామాలకు చెందిన నాయ కులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## ఇద్దరికీ తీవ్ర గాయాలు.

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త** మార్చి 29 రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోగా ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన నాగార్జునసాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై పెద్దవూర మండలం నిమ్మ నాయక్ తండ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంశనివారం తిరుమలగిరి సాగర్ మండలం, పిల్లి గుండ్ల తండా గ్రామానికి చెందిన సపావత్ బాబు వయసు: 28 సంవత్సరాలు, కులం లంబాడా, వృత్తి: వ్యవసాయం అనే వ్యక్తి తన భార్య అనిత, అతని బామ్మర్ది రమావత్ నరేష్ లు ముగ్గురు కలిసి పిల్లి గుండ్ల తండా నుండి నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ లో అతని భార్య అనితకు చూపించడం గురించి ఉదయం అతని యొక్క మోటార్ సైకిల్ నెంబర్ గిళీ 05 నిౖ4043 గలదానిపై బయలుదేరి, నాగార్జునసాగర్ నుండి పెద్దవూర వైపు వస్తూ ఉండగా, మార్గమధ్యలో నిమ్మా నాయక్ తండ గ్రామ శివారులోని పుష్కర్ ఘాటు దగ్గర వచ్చేసరికి వారికి ఎదురుగా పెద్దవూర వైపు నుండి వస్తున్న ఇన్నోవా వాహనం నెంబర్ తిశి28తి5229 గలదాని డ్రైవర్ రేలంపాటి భీమన్న తండ్రి హనుమంతు గ్రామం ఎరుకూరు మండలం మల్లకల్ జోగులాంబ గద్వాల జిల్లా తన వాహనం ఇన్నోవా ను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ బాబురావు నడుపుతున్న మోటార్ సైకిల్ ఎదురుగా వచ్చి ఢీకొట్టగా మృతుడు బాబురావు అతని భార్య అనిత ఆమె తమ్ముడు రమావత్ నరేషులు అక్కడికక్కడే రోడ్డుపై పడిపోయారు. బాబురావు తలకు



కుడి కాలికి , నుదిటిపై, నరేష్ కు తలకు కుడి కాలుకు, అనితకు నడుముకు ఇతర భాగాలలో అందరికీ తీవ్రమైన రక్త గాయాలు కాగా అట్టి సంఘటన చూసిన జటావత్ గణేష్ అనే వ్యక్తి మృతుడు బాబురావు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, అందరూ కలిసి అక్కడికి వెళ్లి 108 అంబులెన్స్ సహాయంతో నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి బాబురావు అప్పటికే చనిపోయినాడు అని నిర్ధారించినారు. అనిత మరియు నరేష్లకు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు నల్గొండ ప్రభుత్వ హాస్పటల్ కు తరలించినారు. ఇట్టి ప్రమాదం విషయంలో మృతుడు బాబురావు తండ్రి సపావత్ భాష్య తండ్రి సేవ యొక్క ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనదని, మృతుడు బాబురావు కి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు అని ఎస్సై వీరబాబు తెలిపారు.

# టి.ఆర్.జి.ఎస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా రమావత్ మోహన్ నాయక్ నియామకం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 29*

నాగార్జునసాగర్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా రమావత్ మోహన్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్ లు తెలిపారు. శుక్రవారంనాడు నాగార్జునసాగర్ విజయావిహార్ లో టి.ఆర్.జి.ఎస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో మోహన్ నాయక్ ను ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నియామక పత్రలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ తండాలలో వైద్య సౌకర్యాలు లేక ఉపాధి లేక అనేక అవస్థలు పడుతున్నారని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన దృష్టి సారిస్తే తప్ప గిరిజనులు అభివృద్ధి కారని అన్నారు. అనంతరం పెద్దవూర మండలం ఉపాధ్యక్షులు గా రమావత్ కిరణ్ నాయక్, తిరుమలగిరి సాగర్



మండల సహాయ కార్యదర్శి జటావత్ వెంకట్రాం నాయక్, జటావత్ సర్దార్ నాయక్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్జిఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మెగావత్ భాస్కర్ నాయక్, టిఆర్జిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ లాలూ నాయక్, గౌరవ సలహాదారుడు జటావత్ రాములు నాయక్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సభావత్ గులాబీ, పెద్దవూర మండల అధ్యక్షులు రమావత్ శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది అన్నదానం మాత్రమే

*పెద్దవూర మార్చి 29 ప్రభాతవార్త*

మనిషిని పూర్తిగా సంతృప్తిపరిచేది ఒక అన్నదానం మాత్రమే అని ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి నివేదితరెడ్డి అన్నారు. బట్టు గూడెం గ్రామపంచాయతీకి చెందిన రేపాకు వెంకమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది అది తెలుసుకున్న ఎన్ ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న మననివేదిత అక్క అంత్యక్రియలు అనంతరం వచ్చిన బంధువులకు కులస్తులకు 150 మందికి (భోజనాలు) పంపిస్తున్న మన పులిచెర్ల రైతుబిడ్డమన నివేదిత అక్క మునుపెన్నడూ లేని విధంగా అడగాలే కాని లేదనకుండా ప్రతి ఒక్క నిరుపేదకు వెన్నుదన్నుగా నిలుస్తున్న మన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఆపద్బాంధవుడు శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల పరిధిలో ఉన్న గ్రామాలలో భోజనాలు పంపించడం , జరిగింది. అణగారిన వర్గాలకు, నిరుపేద కుటుంబాలకు. అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది"..."అన్నం పరబ్రహ్మ స్వరూపం" దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న.. మనిషిని పూర్తిగా సంతృప్తి పరిచేది ఒక్క అన్నదానం మాత్రమే అని నిరుపేదల ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కంకణాలు నివేదిత రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుల బొడ్డుపల్లి లక్ష్మణ్ చెరుకుపల్లి చిన్నబాబు , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుందూరు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన... ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి.

*నిడమనూరు ప్రభాతవార్త మార్చి 29*

నిడమనూరు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇటీవల కాలంలో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించడానికి శనివారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి నిడమనూరు లో ఉన్న కుందూరు దేవేందర్ రెడ్డి ని పరామర్శించారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట సీనియర్ నాయకుడు ఉన్నం చిన్న వీరయ్య, నందికొండ మట్టారెడ్డి, ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్, చేకూరి వంశీ, కర్ణాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, చరక శ్రీను, పోలే రవి, బొల్లం శ్రీను, మేరెడ్డి వెంకటరమణ, మంగు నాయక్ దయాకర్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలి

*హాలియా ప్రభాతవార్త మార్చి 29*



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేసిన తమపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ శనివారం హాలియా ఎమ్మెల్యే నివాసంలో తెలంగాణ ఉద్యమ కమిటీ కన్వీనర్ వర్ర వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే జై వీర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమ కారులపై పెట్టిన కేసులను రద్దు చేశారని హాలియాలో మాత్రం తమపై పెట్టిన కేసులు ఆధారంగా రౌడీ షీట్లు తెరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నువ్వు మాత్రమే కాకుండా తమ పిల్లల భవిష్యత్తు జీవితాలపై తీవ్ర ప్రభావం పడిందని అన్నారు. ఇట్టి విషయం వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తమపై ఉన్న కేసులను ఎత్తివేయాలని కోరారు.




# తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

*చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త*

పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా 65వ నెంబర్ జాతీయ రహదారిపై గల జంక్షన్ లో తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. ఈ జంక్షన్ వద్ద జాతీయ రహదారిని ఎక్సెల్ వాహనంపై ఇద్దరు వెళుతూ దాడుతున్నడగ నార్కట్పల్లి వైపు నుండి హైదరాబాద్ కు లోడుతో వెళ్తున్న లారీ వీరిని తప్పించే ప్రయత్నంలో హైదరాబాద్ నార్కె ట్ పల్లి జాతీయ రహదారి మధ్యలోకి లారీ మళ్ళింది. ఈ ప్రమాదంలో ఎక్సెల్ పై వెళ్తున్న వారికి స్వల్ప ప్రమాద గాయాలు కాక ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. లారీ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి పక్కకు తప్పించడం తోటే ప్రమాదం తప్పింది.

# స్వర్ణకారుల భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలి

*...హాలియా ప్రభాతవార్త మార్చి 29*



హాలియా పట్టణంలోని స్వర్ణకారుల భవనం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ శనివారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం నాయకులు మాట్లాడుతూ హాలియాలో గత 30 సంవత్సరాలుగా వందలాదిమంది స్వర్ణకారులు జీవనం సాగిస్తున్నారని వారి సామాజిక సేవా కార్యక్రమాల కోసం స్థలం కేటాయించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి భవనం నిర్మించుకుంటామని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ,గౌని రాజా రమేష్ యాదవ్, గడ్డం సాగర్ రెడ్డి వల్లెం ల ప్రశాంత్ రెడ్డి స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు కటకం మురళి చారి గౌరవ అధ్యక్షుడు సైదాచారి ఉపాధ్యక్షుడు ముద్దోజు బ్రహ్మాచారి సలహాదారులు రేపాల వెంకన్న షాదుల్లా, వీరాచారి సభ్యులు నరేష్ చారి, జయశంకర్, నారాయణ చారి, బాలకృష్ణ, రమేష్ పలువురు స్వర్ణకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలి

*హాలియా ప్రభాతవార్త మార్చి 29*

సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడం ద్వారా భవిష్యత్ తరాలకు



ఆదర్శంగా ఉంటామని మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం హాలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ఉగాది పచ్చడి తయారు చేసి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితం చేదు పులుపు కారం తదితర రుచులతో మెలితమై ఉందని ఉగాది విశిష్టత ను విద్యార్థులకు తెలియజేశారు. నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకున్న రోజుల్లో సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అన్నాబత్తుల శైలజ చెన్ను వెంకట్ రెడ్డి సైదిరెడ్డి పలువురు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


# టిడిపి ఆవిర్భావంతోనే సమాజంలో మార్పులు

*.కోదాడ, మార్చి 29, ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని, పేదలకు సంక్షేమ పథకాలు లభించాయని తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ?పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీగా బయల్దేరి, మునిసిపాలిటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగా థియేటర్, హుజుర్‌నగర్ రోడ్ మీదుగా పార్టీ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ కొనసాగింది. కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



కార్యక్రమంలో పనిచేసిన వారిని సన్మానించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ, పేదలకు రూ.2 కిలో బియ్యం అందించడం, మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం, జనతా వస్త్రాలు, పక్కా భవనాలు అందించడం వంటి కార్యక్రమాలతో తెలుగుదేశం పార్టీ పేదల మనసుల్లో స్థానం సంపాదించింద నారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించడం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు శాసనసభ, పార్లమెంటులో ప్రాతినిధ్యం కల్పించడం వంటి అద్భుతమైన సంస్కరణలు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నేటి పాలకులు కూడా అమలు చేస్తున్నారంటే, తెలుగుదేశం ప్రవేశపెట్టిన విధానాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించేలా ఉండేలా రూపొందించబడ్డాయని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకులు ఎన్టీఆర్, చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు జానపనేని కృష్ణా రావు, మొతే మండల మాజీ అధ్యక్షులు దోసపాటి రాములు, గుడిపూడి వెంకటరమణ, వేమూరి సురేష్, అమరావరపు శ్రీమన్నారాయణ, గద్దె వెంకటేశ్వర్ రావు, గోపిదేశి వివేకానంద, డా. పూర్ణ శంకర్, చలా గురవయ్య, ,తదితరులు పాల్గొన్నారు.



## గడువు పెంపునకు డిమాండ్

*నడిగూడెం, మార్చ్ 29, ప్రభాతవార్త:*



రాజీవ్ యువ వికాస పథకం గడువు పెంచాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉగాది రంజాన్ సెలవులతో పాటు ఆదివారం కావడం తో పాటు అనేకమంది యువతి, యువకులు దరఖాస్ చేసుకోవడం వలన క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో స్థానిక తాసిల్దార్ ఆఫీస్ లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. రాజీవ్ యువ వికాస పథకం కొరకు యువతి యువకులు ఎంతో ఆశతో వారం రోజుల నుండి తాసిల్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ క్యాస్ట్ సర్టిఫికెట్ చేతికి రావడం లేదన్నారు. ఇబ్బందులను గుర్తించి ఏప్రిల్ 15వ తారీకు వరకు గడువు పెంచి యువతి యువకుల్ని ఆదుకోవాలని బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవాలు వేడుకలు

*మునగాల మార్చి 30 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం పార్టీ వ్యవస్థాపక స్వర్గీయ నందమూరి తారక రామారావు పేద ప్రజలకు రాజకీయ చైతన్య తీసుకువచ్చిన ఘనత దక్కిందన్నారు. పార్టీ కోసం పనిచేసి ప్రాణాలర్పించిన అమరులైన వారి ప్రజలకు చేసిన సేవలు పార్టీకి పునరంకితమవుతామని అన్నారు. పార్టీకి పూర్వ యోగం తెచ్చేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తొలుత పార్టీ పతాక ఆవిష్కరించి మిఠాయిల పంపిణీ చేశారు .ఈ కార్యక్రమానికి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నాదెండ్ల గోపాలరావు జిల్లా పార్టీ నాయకులు గాడిపర్తి . మోహన్ రావు చలసాని. మాధవరావు తెలుగు యువత రాష్ట్ర నాయకుడు జంగిల్ గోపి మునగాల గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు మామిడి గురునాథం మైనార్టీ సెల్ నాయకుడు షేక్ సైదా శ్రీను గోపి తదితరులు పాల్గొన్నారు

## వెండి ఉత్సవ కిరీటాలు బహూకరణ

*మునగాల మార్చి 30 ప్రభాతవార్త*



మునగాల మండల కేంద్రంలో శ్రీరామ సందర్భంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలకు వెండి కిరీటాలను గ్రామానికి చెందిన వాస. శ్రీనివాస్ కళావతి దంపతులు రామాలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి కల్యాణానికి ఊరేగింపు సమయంలో ఏర్పాటు చేసే ఉత్సవ కిరీటాలను అలంకరించేందుకు ఆలయ కమిటీకి అందించినట్లు తెలిపారు. స్వామివారి సేవలో భాగంగా రూ 25 వేల రూపాయలు విలువ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దేవుని సేవ చేసేందుకు ముందుకు రావాలన్నారు. మునగాల మండల కేంద్రంలో ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు

## సభను విజయవంతం చేయాలని ప్రచారం

*చిలుకూరు మార్చి 29 ప్రభాతవార్త*



నేడు హుజూర్నగర్ లో ఉగాది పండుగ సందర్భంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ చిలుకూరు మండలంలో మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు పిన్ రాతి హనుమంతరావు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రానున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌర శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి లు హాజరవుతున్నారని మండలం నుండి 80 బస్సులు 150 కార్లు 1000 ద్విచక్ర వాహనాలు బయలుదేరుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పౌర హక్కులను కాపాడాలి

*నడిగూడెం, మార్చి 29, ప్రభాతవార్త:*

పౌర హక్కులకు భంగం కలిగించ కుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నడిగూడెం మండల డిప్యూటీ తహశీల్దార్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు. శనివారం మండలంలోని సిరిపురంలో పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎం రామలక్ష్మి ్మ,పంచాయతీ కార్యదర్శి శ్రీను, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యుత్ అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విజయీభవ ట్రస్టుకు రాష్ట్ర అవార్డు

*కోదాడ, మార్చి 29, ప్రభాతవార్త:*



ఐదు లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ ఇచ్చిన స్థానిక విజయీభవ ట్రస్ట్ నిర్వాహకులు చారుగుండ్ల రాజశేఖర్ కు సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సంకల్ప ఎక్సెలెన్స్ రాష్ట్రస్థాయి అవార్డును అందజేసినట్లు ఆయన తెలిపారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పది పరీక్షలలో ఉత్తమ గ్రేడ్ సాధించిన 120 మంది విద్యార్థులకు ప్రతిభా అవార్డ్స్ ఇవ్వడంతో పాటు రాష్ట్రస్థాయిలో 15 మంది వ్యక్తిత్వ వికాస నిపుణులకు సంకల్ప ఫౌండేషన్ అవార్డులను అందజేస్తుందన్నారు. హైదరాబాదులోని జేఎన్టీయూ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డులను అందజేసినట్లు ఆయన తెలిపారు. సంకల్ప ఎక్సెలెన్స్ అవార్డు పొందిన రాజశేఖర్ ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుండ్ర రాజి, రామలింగారెడ్డి, ఉమాకాంతరెడ్డి ,భార్గవి, పి ఆర్ టి యు జిల్లా కార్యదర్శి తీగల నరేష్ ,కోదాడ అవోపా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, ఓరుగంటి కిట్టు తదితరులు అభినందించారు.

## నడిగూడెంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

*నడిగూడెం, మార్చ్ 29, ప్రభాతవార్త:*



టిడిపి పార్టీ తోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నడిగూడెంలో పార్టీ కార్యాలయం నందు పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం తర్వాతనే ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇప్పటికీ టిడిపి పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండు నాగేశ్వరావు, పల్లపు నాగేశ్వరావు, బూరుగడ్డ థామస్, దేవరంగుల వీరన్న, దేవరంగుల దుర్గారావు, సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంఘ బలోపేతానికి కృషి చేయాలి



*నడిగూడెం, మార్చి 29, ప్రభాతవార్త:*

స్థానికంగా శనివారము ఆర్యవైశ్య సభ్యుల సమావేశం నిర్వహించారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ నుండి వచ్చిన నియామక పత్రాలను సభ్యులకు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి సభ్యులు కృషి చేయాలని సభ్యత్వం తీసుకోవాలని కోరారు .రాష్ట్ర మహాసభ లో సభ్యత్వం మొదటి వరుసలో ఉండి మనకు రావలసిన గుర్తింపు పదవులు ఇవ్వడం జరుగు తుందని చెప్పారు .ఇట్టి కార్యక్రమములో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంపటి మధు, మట్టపల్లి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం ఉపాధ్యక్షులు చల్లా ప్రకాశరావు, శ్రీ కోదండా రామస్వామి ఆలయం కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకట రత్నం, జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు శ్రీకాకుళం రాము మోరిశెట్టి వెంకట రమణ రావు, ఇమ్మడి వెంకట ప్రసాద్ నడిగూడెం, అనంతగిరి మండల అధ్యక్షులు నూనె నాగన్న, వంగవేటి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వందనపు మోహనరావు, సహాయకార్యదర్శులు గా చెన్నూరు వెంకటేశ్వర్లు, గజ్జి అప్పారావు, వందనపు సూర్యప్రకాశరావు, కె వి ఎస్ ఎన్ గుప్తా, దివ్వెల శ్రీనివాసరావు, సోమ శ్రీనివాస రావు కార్యవర్గ సభ్యులుగా కుక్కడుపు అచ్చయ్య, భవిరిశెట్టి సత్యనా రాయణ, చిత్తలూరి విశ్వేశ్వరావు, కారంశెట్టి శ్రీనివాసరావు, చల్లా కృష్ణయ్య లకు నియామక పత్రాలు వెంపటి వెంకటేశ్వరరావు అందజేసి అభినందించారు.

## నేడు పంచాంగ శ్రవణం

*నడిగూడెం, మార్చి 29, ప్రభాత వార్త:*

నూతన తెలుగు సంవత్సరాది వేడుకలు నేడు నిర్వహించేందుకు మండలంలోని పలు దేవాలయాలు ముస్తాబయ్యాయి. విశ్వ వసు నామ సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించ నున్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వ్యాపారస్తులు కొత్త రిజిస్టర్లను ప్రారంభిస్తారు. . వేద పండితులు పంచాంగ శ్రవణం చెప్తారు. విశ్వ వసు నామ సంవత్సరంలో ఆదాయాలు , ఖర్చులు ఎలా ఉంటాయి జాతక చక్రం ఏ విధంగా ఉంది వ్యవసాయము, విద్య, వైద్యం, వ్యాపార తదితర రంగాల పరిస్థితి ఎలా ఉందో వేద పండితులు పంచాంగ శ్రవణం ద్వారా తెలియజేయనున్నారు. ప్రతి ఒక్కరు పంచాంగ శ్రవణంలో పాల్గొని జాతక ఫలాలను తెలుసుకుంటారు. మండలంలోని వివిధ దేవాలయాలలో పంచాంగ శ్రవణ నిర్వహణకు ఏర్పాటు చేశారు. ఉగాది సందర్భంగా ఏడు రుచులతో కూడిన పచ్చడి సేవిస్తారు. ఒకరినొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకుంటారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**

*భువనగిరి, మార్చి 29 ప్రభాతవార్త :*

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పక్క ప్రణాళికలతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక పండుగ వాతావరణంలో జిల్లాలో ఏప్రిల్ 5 నుంచి 13 వ తేదీ వరకు పెద్ద ఎత్తున వివిధ శాఖల సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరి సహకారంతో సామరస్యంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ భవనం నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసుకొని ప్రారంభించుకునేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మహనీయుల



జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తు తరాలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా ఫూలే జీవిత చరిత్రలు , ఎన్నో రాజ్యంగాలు తెచ్చారని, ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని, అట్టడుగుబలహీన వర్గాల పేద ప్రజలకు వారి స్ఫూర్తిని తెలియజేయాలని, పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన చదువు, భోజనం సదుపాయాలు ఇవ్వడమే లక్ష ్యంగా తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

## టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

*ఆత్మకూరు(ఎం) మార్చి 29 ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ పై తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బల పద్మా రెడ్డి స్వర్గీయ ఎన్.టి.రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఉత్తేజపరిచి, ప్రపంచానికి తెలుగువారి ఉనికిని చాటిన ధీశాలి, తెలుగుతల్లి ముద్దుబిడ్డ, స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ విధి విధానాలకు అనుగుణంగా పార్టీ అభ్యున్నతికి, ప్రజల శ్రేయస్సు కొరకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సామ కృష్ణారెడ్డి, దయానందం తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రంబెల్లి లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

*భువనగిరి రూరల్ మార్చి 29 ప్రభాతవార్త:*



_:ప్రతి నెల చివరి రోజున జరిగే పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా శనివారం భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి భువనగిరి జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ హాజరై మాట్లాడుతూ పౌరహక్కుల దినోత్సవంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు హాజరై, ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలున్నప్పటికీ అధికారుల హాజరు శాతం మాత్రం ఆశించినంతగా ఉండడం లేదని అన్నారు. గ్రామాల్లోని ప్రజల మధ్య అనైక్యత , కుల వివక్షతలు,అంటరానితనం, కుల బహిష్కరణలు,పరువు హత్యలు, చేతబడి లాంటి సామాజిక రుగ్మతలతో పాటు, భూ సమస్యలు, తాగు నీటి సమస్య, స్మశాన వాటికలోని సౌకర్యాలు, పాఠశాల లోని సమస్యలు పరిష్కరించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, భువనగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం, ఏపిఎం దినకర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ బుక్యా గుండు రావు, ఎఎస్ఐ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి హేమలత, అమ్మా ఆదర్శ కమిటీ చైర్మన్ కలకొండ సరిత, ఆరోగ్యశాఖ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, ఆశావర్కర్ జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్అనిత, గ్రామ కారోబార్ సత్తయ్య , గ్రామస్తులు మొలుగు మహేష్, నర్సింహ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం

*భువనగిరి రూరల్ మార్చి 29 ప్రభాతవార్త:*

భువనగిరి మండల పరిధిలోని ఆకుతోటబావితండాలో అగ్ని ప్రమాదానికి గురైన కేతావత్ రాకేష్ ను పరామర్శించి 10వేలు,అదే గ్రామ పంచాయతీ పరిధిలోని కాండ్లకుంటతండాకు చెందిన గుగులోతు ఉపేందర్ ఇటీవల ప్రమాదానికి గురై మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులకు 10 వేల చొప్పున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పచ్చిమట్ల శివారాజ్ గౌడ్ శనివారం ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కెతావత్ ఉమ్లా నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, గుగులోతు లచ్చిరాం నాయక్, మెగావత్ హన్మ, నరసింహ, బానోతు రామ చందర్, ధరావత్ మంగ్త, గుండాల సత్యనారాయణ, బిచ్చ, బాలు, లాలు, వెంకటయ్య, నరసింహ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద పడిశాల రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి

*గుండాల ,మార్చి 29 ప్రభాతవార్త :*





గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామం నుంచి సదర్శాపురం గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు . శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పెద్ద పడిశాల నుండి సదరసాపురం వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ పెద్ద పడిశాల నుండి సదర్శాపురం వెళ్లే రోడ్డుకు 2005 సంవత్సరంలో కంప చెట్లు తొలగించి కంకర రోడ్డుగా మార్చారన్నారు . అప్పటినుంచి కంకర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆయన ఆదరణ వ్యక్తం చేశారు .వర్షాకాలంలో మల్లన్న గుట్ట , నల్లకుంట నుంచి వచ్చే వరదలకు రోడ్డు మధ్యలో ఉన్న కల్వర్టులో నీళ్లు నిలిచిపోతుండడంతో మహిళ లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టి పక్క మరమ్మతులతో కల్వర్టు నిర్మించాలని ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు సంప్రదించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించి వీలైనంత తొందరగా మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కే .వెంకన్న, చిన్నబోయిన సోమన్న ,ఐలయ్య ,రావుల సైదులు, కావటి మహేష్, చిన్నబోయిన మధు, శాఖపురం సత్యనారాయణ గ్రామ రైతులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు చేతులు ఇవ్వడం గొప్ప విషయం

*బొమ్మలరామారం మార్చ్ 29 ప్రభాతవార్త :*

నిరుపేద విద్యార్థులకు ఆశ్రయం కల్పించి చదువు చెప్పడం గొప్ప విషయమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు శనివారం మండలంలోని మల్యాల గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న ఆశీర్వాదం ఫౌండేషన్ చైర్మన్ ఆశీర్వాదం పేద విద్యార్థులకు ఇంగ్లీష్ బోధన తోపాటు భవన నిర్మాణ శంకుస్థాప కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజ సేవలో ఇలాంటి వాళ్ళు ఉండాలని పేద విద్యార్థులకు విద్యతో పాటు వారికి ఆశ్రయం కల్పించడం గొప్ప విషయమని పేద విద్యార్థులకు ఇంగ్లీష్ బోధన చేయడం ఇంకా గొప్ప విషయమని ఆయన అన్నారు ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో గత ప్రభుత్వంలో వెనుకబడిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పరచడం కోసం పేద విద్యార్థుల సహాయం కోసం ఇలాంటి వాళ్లు ముందుకు రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ పైలెట్ మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భువనగిరి వార్త



## దొడ్డి కొమురయ్య విగ్రహవిష్కరణ కు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ కు ఆహ్వానం పలికిన నాయకులు

*బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3 వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహవిష్కరణ కార్యక్రమానికి రావాలని కోరుతూ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్ ను శనివారం విగ్రహ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ, ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ, ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ, మండల కురుమ సంఘం అధ్యక్షుడు సోమ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త:*



తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు కొండమడుగు బ్రాహ్మణపల్లి జియాపల్లి తదితర గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కొండమడుగు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నే సంజీవరావు మాట్లాడుతూదివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 43 సంవత్సరాల క్రితం పార్టీని స్థాపించారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం రానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి వీరేశం, ఉపాధ్యక్షులు డి. రామస్వామి, రాష్ట్రా లీగల్ సెల్ కార్యదర్శి సురకండి జంగారెడ్డి, అభిమానులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన రాజు గౌడ్ కు సన్మానం

*మోత్కూర్ మార్చి 29 ప్రభాతవార్త*



మోత్కూర్ మండలం పనకబండ గ్రామానికి చెందిన బత్తిని రాజు గౌడ్ కు నిరుపేదలకు వృద్ధులకు అంగవైకల్యం వారికి సహాయం అందించినందుకు పాండిచ్చేరి పీస్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టరేట్ పొందిన బత్తిని రాజు గౌడ్ కు శనివారంబి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పో న్నేబోయిన రమేష్, మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, పైళ్ల బుచ్చయ్య, నల్ల భోగుల సతీష్, నత్తిని ప్రభాకర్, బత్తిని చరణ్ కుమార్, సన్మానించారు. .

# ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం

మర్రిగూడ,29మార్చి,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ఎన్నికల హామీలలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిజెపి మండల స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అంటూనే మాటల గారడీ ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రజలను మోసగిస్తుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త సైనికునిలా పని చేసి పార్టీని గ్రామాల్లో బలోపేతం చేసేందుకు అహర్నిశలు శ్రమించాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణలో సంక్షేమాలు నిర్వహించబడుతున్నాయని, స్థానిక ఎన్నికల్లో ప్రజలకు చేరవేసేందుకు గడగడపకు ప్రచారం చేయాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ,టిఆర్ఎస్ కుమ్మక్కై ప్రజలను మోసగిస్తున్నారని, ప్రత్యక్షంగా విమర్శనాస్త్రాలను సంధించుకుంటే పరోక్షంగా ప్రజల సంక్షేమాలను విస్మరించి, రాజకీయ లబ్ధి పొందడానికేనని, దొందు దొందేనని ఆయన



విమర్శించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా, రుణ విముక్తి కల్పించడంలో నల్లగొండ జిల్లా ఇద్దరు మంత్రులు, మునుగోడు ఎమ్మెల్యే విస్మ రించారని ఆయన అన్నారు. ఇఫ్తార్ విందులకు హాజరై రైతు సంక్షేమాలను పూర్తిగా విస్మరించారని అన్నారు. మేలు చేస్తే అందల మెక్కిస్తూ లేదంటే నేలకేసి కొట్టడం నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలకు పరిపాటి అయ్యిందని ఆయన ఎద్దేవా చేశారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సంక్షేమాలు అందించ డంలో స్థానిక ఎమ్మెల్యే మొండి చెయ్యి చూపించారని తెలిపారు. అందుకోసం ప్రతి ఒక్క కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓటమిపాలు చేసేందుకు ప్రతి ఒక్కరూ బిజెపి బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యాస అమరేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, యాదయ్య, డి.ప్ర పదీప్‌రెడ్డి, చాపల వెంకన్న, జిల్లా కార్యాలయ మామిడి పరుశురామ్, సిల్వర్ వెంకటేష్, శోభన్‌బాబు, శ్రీరాములు, పంగ యాదయ్య ,జిల్లా నాయకులు దూడల భిక్షం, అశోక్‌రెడ్డి, బోయపల్లి రాజుగౌడ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు పగిళ్ల లింగస్వామి, పార్టీ సీనియర్ నాయకులు పందుల రాములుగౌడ్, గ్యార యాదగిరి, అంబాల రమేష్, నారోజు కుమార స్వామి, జిల్లాకుల సైదులు, శ్రీనివాస్‌రావు, కుక్కల వెంటేష్, శ్రీనివాసరావు, యాదయ్య, డి.ప్రదీప్‌రెడ్డి, చాపల వెంకన్న, జిల్లా కార్యాలయ మామిడి పరుశురామ్, సిల్వర్ వెంకటేష్, శోభన్‌బాబు, శ్రీరాములు, పంగ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

చండూరు రూరల్,28మార్చి,ప్రభాతవార్త:


శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోని వచ్చిన తరువాత అమలు చేయలేదని బిజెపి నాయకులు ఆరోపించారు. చేయూత పథకం ద్వారా పెన్షన్ ప్రతి నెల రూ. 4వేలు, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి గృహిణికి ప్రతి నెల రూ. 2500 అంద జేస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేయలేదన్నారు. చండూరు మండలంలోని గొల్లగూడెం గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు అర్హులైన ప్రజలనుండి ధరఖాస్తులను తీసుకొన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద అర్హులకు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వ



హిస్తున్నట్లు, అదేవిదంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంవద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నకరికంటి లింగస్వామి, బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, మాదగోని నాగార్జున, ఓబిసి అధ్యక్షులు మాదగోని వెంకన్న, మండల ఉపాధ్యక్షులు నలపరాజు యాదయ్య, ఇటుక మల్లయ్య, బోయపల్లి సాయి, స్వామి యాదయ్య, సందీప్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రవికుమార్‌ను పరామర్శించిన ..సిపిఐ నేత పల్లా,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం


మర్రిగూడ,29మార్చి,ప్రభాతవార్త:



ఇటీవల కాలికి గాయమై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ ఉధ్యమ నాయకుడు, తెలంగాణ కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పల్లె రవికుమార్‌గౌడ్‌ను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంలు శనివారం సరూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, ప్రజా క్షేత్రంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘాల జెఏసి అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్, తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్, బిఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ చెర్కు లింగంగౌడ్, బిఆర్ఎస్ నాయకులు రావుల వెంకటేష్‌గౌడ్, లవ్‌కుమార్, ఈదులకంటి సంపత్‌కుమార్ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికై ఇంటికి వచ్చిన నెల్లికంటి సత్యంయాదవ్‌ను, చండూరు మాజీ ఎంపిపి పల్లె కళ్యాణి రవి కుమార్ శాలువాకప్పి పూల బొకేతో సన్మానించారు.

## ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను సన్మానించిన ...మండల కాంగ్రెస్ నాయకులు

చండూరు రూరల్,28మార్చి,ప్రభాతవార్త:



ఎమ్మెల్యే కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల కోటి, చింతమల్ల గోపాల్, పెరిక హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొరిమి ఓంకారం

చండూరు,29మార్చి,ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ కోటాలో ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్‌పార్టీ జిల్లా



అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌ను శనివారం చండూరు మండల పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, ఇరిగి రాజు ఉన్నారు.




## జై బాపు,జైభీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి


చండూరు,29మార్చి,ప్రభాతవార్త:




స్వాతంత్ర్యం తెచ్చిన బాపూజీ, రాజ్యాంగాన్ని వ్రాసిన అంబేద్కర్ విధానాలను వ్యతిరేకిస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చూస్తుందని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే ఆదేశాను సారం కులమతాల మద్య చిచ్చు పెడుతూ, తగాదాలు సృష్టిస్తూ మతంపై రాజకీయాలు చేస్తున్న బిజెపి విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. భారత పౌరులంతా ఒక్కటే అనే నినాదాన్ని గ్రామాలలో ప్రచారం చేస్తూ పాదయాత్రలు చేయాలని కాంగ్రెస్‌పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమం సంవత్సరంపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి ఇరిగి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డికి ఘన సన్మానం

మర్రిగూడ,29మార్చి,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల పిఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మర్రిగూడ మండల పిఆర్‌టియు అధ్యక్షుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాస బాలరాజులు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులకు అందాల్సిన డిఏలను, సిపిఎస్ విధానం రద్దు, ఈ వేసవికాలంలో బదిలీ, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు, సబిత, లింగస్వామి, అంజయ్య, రఘువర్ధన్, పాల్గొన్నారు.

## టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం

**మర్రిగూడ,29మార్చి,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు



పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు దోమల వెంకన్న మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీ ఎలక్షన్‌లో పోటీ చేస్తూ అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులను గెలిపించుకోబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, వీరమల్ల మల్లేష్, పోలె మల్లయ్య, కాసర్ల అంజయ్య, సత్యనారాయణరెడ్డి, సత్తయ్య, చిన్న, విజయరాజు, కాస యాదయ్య, శ్రీనివాస్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 29*

ఎమ్మెల్యే వేముల వీరేశం మున్సిపల్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరానికి వివిధ గ్రాండ్స్ నుండి 48 కోట్లు నిధులు కేటాయించాం . 28 కోట్ల అమృత్ పథకం ద్వారా వచ్చాయి . అధికారులు. ప్రజా ప్రతినిధులు. బాధ్యతగా పని చేయాలి. రాజీవ్ యువ వికాసం కింద పట్టణంలోని 3 00 మంది నిరుద్యోగ యువతకు ఎంపిక చేస్తాం పట్టణంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు పునరావృతం చేయాలని నిర్ణయం చేశాం ఆర్ అండ్ బి స్థలం మార్కెట్ స్థలం మున్సిపాలికి ఇవ్వాలని చర్చించాం ఉగాది పండుగ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం



వేసవికాలంలో నీటి సరఫరా కోసం ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చౌ గోని .రజిత శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషనర్. బాలయ్య .స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 43వ, ఆవిర్భావ దినోత్సవం

*నకిరేకల్ . ప్రభాతవార్త. మార్చి 29.*



శనివారం నకిరేకల్ నియోజకవర్గ మేయిన్ సెంటర్ పార్టీ దిమ్మెయందు తెలుగుదేశం పార్టీ తెలంగాణ జెండాను ఎగురవేసిన నియోజకవర్గ మాజి ఇన్చార్జి యాతాకుల అంజయ్యగారు, మాట్లాడుతూ ఈ29 మార్చి ఈరోజున స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశంపార్టీని బ్రహ్మ ముహూర్తం లో పెట్టినరోజు , తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చిన ఎకైక పార్టి ,పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్నా ఉద్దేశం తో పెట్టినపార్టీ, పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ అనే నినాదం, తెలంగాణలో పటేల్ పట్వారీ వ్యవస్తను కూకటివేళ్లతో పీకేసిన పార్థి అని వారన్నారు,ఇంకా ఈకార్య క్రమంలో భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ అధికారి ప్రతినిధి నక్కా రాంభనేష్ ముదిరాజ్ ,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మాజి సర్పంచ్ మంగలి పెల్లి ,అంతటి రాములు గౌడ్ , రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి ధొమ్మాటి సైదులు , నకిరేకల్ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి క్రృష్ణా రెడ్డి, నకిరేకల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి సతీష్ కుమార్ ,పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గాదగోని ఏడుకొండలు వాణిజ్య సెల్ నాయకులు కొండ్లె ప్రవీన్ ,సీనియర్ నాయకుడు వాలుగొండ వెంకటేశ్వర్లు , సంగిశెట్టి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు

## నకిరేకల్ పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడిగా ఏ ష బోయిన పాండు యాదవ్

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 29*

నకిరేకల్ పట్టణంలో నూతనముగా యాదవ సంఘం కమిటీ ఎన్ను కోవడం జరిగింది నూతనంగా ఎన్నిక కాబడినటువంటి అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యుల పేర్లతో కలిగిన నియామక పత్రాలు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతులమీదుగా అందుకోవడం జరిగినది అధ్యక్షుడిగా ఏ ష బోయిన పాండు యాదవ్ ఉపాధ్యక్షులుగా కదిరే సైదులు యాదవ్ . సన్నాఫ్. వెంకన్న యాదవ్. ప్రధాన కార్యదర్శి ఏర్పుల హరికృష్ణ యాదవ్ . జాయింట్ సెక్రటరీగా బోయిన వెంకట్ యాదవ్. కోశాధికారి బొల్లం యశ్వంత్ యాదవ్. కార్యవర్గ సభ్యులు జాల ఉపేంద్ర యాదవ్. ఎల్లంల వెంకటేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో మట్టపల్లి కవిత వీరు యాదవ్. గుండెబోయిన యాదగిరి యాదవ్. జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన శ్రీనివాస్ యాదవ్ ఏర్పుల వెంకన్న యాదవ్ యాస బోయిన కొమురయ్య యాదవ్ ఎల్లంల యాదయ్య యాదవ్ ఆరాల వెంకన్న యాదవ్ కదిరి రమేష్ యాదవ్ చింతల ముత్యాలు యాదవ్ మట్టి పెల్లి రాముల యాదవ్ బీన బోయిన రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*చిట్యాల రూరల్, మార్చి 29, ప్రభాతవార్త :*

గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో రూ. 11 లక్షలు, నేరడ గ్రామ పరిధిలోని గొల్లోనిబావిలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కాసేపు ముచ్చ టించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక సదుపాయాలతోనే గ్రామాలు అభివృద్ధి చెంది ప్రజల ఇబ్బందులు దూరమౌతాయన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ ౖచెర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఉమ్మడి



నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ౖచెర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి మ్మ, వెలిమినేడు సింగి ల్విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ మ్మనర్సింహా నాయకులు జడల చిన్నమల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, సాగర్ల నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

*చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త*

మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం బయో సైన్స్ పరీక్షకు మూడు సెంటర్లలో జరిగిన 433 మంది విద్యార్థులకు గాను పూర్తి శాతం హాజరైనట్లు ఎంఈఓ ఎం నరసింహ తెలిపారు.

## దేశోజు విష్ణుమూర్తి కి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్

*నకిరేకల్ ప్రభాత వార్త మార్చి 29*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డుకు చెందిన దేశోజు విష్ణుమూర్తి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చావుగొని రాములమ్మ .సైదులు .కొండ వెంకన్న గౌడ్. గంగాధర్ పద్మ. బొప్పన యాదగిరి సమ్మెట అఖిల్ కోడి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## పేదలకు బాసటగా ముఖ్యమంత్రి సహాయనిధి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

*చిట్యాల రూరల్, మార్చి 29, ప్రభాతవార్త :*



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు బాసటగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన అయితరాజు లింగమ్మ, సాగర్ల అండాలు, బెలిజ శంకరయ్యలు ఇటీవల అనారోగ్యానికి గురై వివిధ ఆసు పత్రులలో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం నుండి అయితరాజు లింగమ్మకు రూ. 15వేలు, సాగర్ల అండాలుకు రూ.19వేలు, బెలిజ శంకరయ్యకు రూ. 30వేలు మంజూరు కాగా శుక్రవారం అందుకు సంబంధించిన చెక్కులను చైర్మన్ ఆగ్రామంలోని తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించు కోలేని పేదలకు సీఎం సహాయ నిధి వరంగా మారిందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, నాయకులు మర్రి రమేష్, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్, గుత్తా రవీందర్ రెడ్డి, అనంతుల శంకర్, పోలగోని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా అంజయ్య గౌడ్

*చిట్యాల రూరల్, మార్చి 29, ప్రభాతవార్త :*



హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది బొడిగె అంజయ్య గౌడ్ సహాయ కార్యదర్శిగా గెలుపొందిన నేపథ్యంలో ఆగ్రామ బీజేపీ నాయకులు ఆయనను ఆగ్రామంలోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షులు మైల్ల పరమేష్, రాచకొండ నరేష్, మండల ప్రధాన కార్యదర్శి బొడిగె లక్ష్మయ్య గౌడ్, బీజేవైఎం నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ గరిషె నరేష్ నాయకులు బుస్సు నరసింహ, పాపని వాసుదేవ్, నీల నరసింహ, గరిషె ఎల్లయ్య, రాచకొండ మల్లేష్, గరిషె లింగస్వామి, నల్లగంటి సైదులు, గోపగోని అంజయ్య, సగ్గాల రమేష్, బొడిగె లింగస్వామి, గరిషె అరవింద్, ఆకుల మహేష్, బండ నవీన్, బొడిగె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ దేవాలయ హుండీల లెక్కింపు

**చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త**



స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శనివారం హుండీల లెక్కింపు నిర్వహించారు. ఆగస్టు 7 2024 నుండి నేటి వరకు హుండీ ద్వారా 87 వేల 660 రూపాయల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ పరిశీలకురాలు సుమతి,ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి,గంజి వెంకటేశం, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు, చిట్యాల పురపాలిక మాజీ కో ఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, భారాస చిట్యాల పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్,జి మమత, మేడబోయిన శ్రవన్, కే నాగరాజు, జే సత్య నారాయణ లు ఉన్నారు.

# విశ్వవిద్యాలయ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ

**ఎంజియూ ఆకస్మిక పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**

**నల్గొండ ప్రభాతవార్త మార్చి 29** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి సర్వదా సిద్ధమని ఆకస్మిక పర్యటనలో పునరుద్ఘాటించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల ను బడ్జెట్ గా మార్చునకు మరియు కొత్త కోర్సుల ప్రవేశ పెట్టే ప్రణాళికలను అందించాలని సూచించారు. ఉత్తమ పరిశోధనలు జరగాలని, విశ్వవిద్యాలయ అభివృద్ధి కి మరిన్ని ప్రణాళికలతో ముందుకు రావాలని సూచించారు. నాణ్యమైన విద్యనందిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్ట పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐక్యూ ఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి,



ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, సుధారాణి, డా. మారం వెంకట రమణారెడ్డి, డా నీలకంఠం శేఖర్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ప్రజలకు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ. ప్రభాతవార్త.మార్చి 29** తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారుమామిడి తోరణాలు, పాడి పంటలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. రేషన్ కార్డున్న ప్రతీ తెలంగాణ బిడ్డకు సన్న బియ్యం అందించే సంక్షేమ కార్యక్రమం, ఉగాది పండగ సందర్భంగా రేపు సూర్యాపేటలో ప్రారంభించుకోబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ అమలు చేస్తూ.. పరిశ్రమల స్థాపన, ఉద్యోగ నియామకాలు, చక్కటి రహదారుల నిర్మాణంతో ప్రగతి దిశగా పరుగులుపెడుతున్న తెలంగాణ రాష్ట్రం. ఈ నూతన సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి బాట పట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరుకున్నారు.జీవితం.. తీపి, కారం, ఉప్పు, పులుపు, వగరు, చేదు వంటి షడ్రుచుల సమ్మేళనమని సందేశాన్నిచ్చే ఉగాది పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే బాలునాయక్ కు మంత్రిపదవి ఇవ్వాలి

**మత్స్య శాఖ సొసైటీ చైర్మన్, మాజీ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న**

**డిండి, మార్చి 29, ప్రభాతవార్త** దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభివృద్ధి సాధకులు, నిరంతరం పార్టీ, కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తూ ప్రజా పాలనలో ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కు మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని డిండి ప్రాజెక్టు మత్స్య శాఖ సొసైటీ చైర్మన్, డిండి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేకల సాయమ్మ కాశన్న సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లను కోరారు. శనివారం డిండిలో స్థానికంగా వారు మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణలో లంబాడా సామాజిక వర్గానికి అవకాశం కల్పించి ఆ సామాజిక వర్గంలో సీనియర్ ఎమ్మెల్యే,ఎమ్మెల్యేగా అత్యంత మెజారిటీతో గెలిచి,పాలనపై అపార అనుభవం కలిగిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు కచ్చితంగా మంత్రి వర్గంలో చోటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేవరకొండ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి,ఉమ్మడి జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్



రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ మంత్రి జానారెడ్డిలు బాలు నాయక్ కు బాసటగా ఉండాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అన్ని వర్గాల వారికీ మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని కోరారు. పార్లమెంటరీ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచన విధానం మేరకు లంబాడా సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని కోరారు.

# తెలుగుదేశం పార్టీతోనే సమాజంలో పెను మార్పులు

**చింతపల్లి,29మార్చి,(ప్రభాతవార్త):**



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని,పేదలకు సంక్షేమ పథకాలు లభించాయని ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు రూ.2లకు కిలో బియ్యం,మండల వ్యవస్థ ఏర్పాటు, జనత వస్త్రాలు, పక్కాభవనాలు వంటివి అందించి పేదల గుండెల్లో తెలుగుదేశంపార్టీ నిలిచి పోయిందన్నారు. బిసి.ఎస్టీ,ఎస్సీ,మైనార్టీ వర్గాలను అసెంబ్లీకి, పార్లమెంటుకు పంపిన ఘనత కూడా టిడిపిదే అన్నారు.టిడిపి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కూడా నేటి పాలకులు అమలు చేస్తున్నారంటే, తెలుగుదేశంపార్టీ ఏ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టినా దీర్ఘకాలికంగా ఉండేలా పాలన సాగించారన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల సీనియర్ నాయకులు డా.విజయ్కుమార్,దోటి సంతోష్,రెడ్డవోని పెద్దయ్య,సిద్దగోని నరసింహ,సురూ ముత్యాలు, ఏదుల బాలయ్య,రావు, సీతారాములు యాదవ్,వస్కుల రాజేష్,అంజి,తదితరులు పాల్గొన్నారు.

# కట్టంగూరు మండల సమగ్రాభివృద్ధికై.. సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర

**కట్టంగూర్, మార్చి 29, (ప్రభాతవార్త**



కట్టంగూరు మండల సమగ్రాభివృద్ధి కై ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ఆధ్వర్యంలో ఏప్రిల్ 11 నుండి 14వ తేదీవరకు నాలుగు రోజులపాటు 130 కిలోమీటర్లు పల్లె పల్లెన పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు తెలిపారు. శనివారం కట్టంగూర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదవాళ్ళందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో కబ్జాల గురవుతున్న చెరువుల కుంటలను కాపాడాలని కోరారు ఆఫీనర్ కాలు ద్వారా, పిల్లాయపల్లి కాలువల ద్వారా ఈ మండలానికి సాగునీరు అందించాలని ఆయన కోరారు. ఐటి పాముల లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తిచేసి సాగునీరు అందించాలని కోరారు. అనేక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, చిలుముల రామస్వామి , మురారి మోహన్ , గడగోజు రవీంద్ర చారి ,కట్ట బక్కయ్య , జాల రమేష్, ఊట్కూరు సుజాత శ్రీను, జాల అంజనేయులు, చిలుకూరు సైదులు మూసుకు రవీందర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# రాయితీ సిలిండర్లు హోటల్స్‌లో వాడవద్దు...మాచన రఘునందన్

**చింతపల్లి,29మార్చి,(ప్రభాతవార్త):**



గృహ వినియోగ గ్యాస్ సిలిలండర్లను రాయితీతో సరఫరా చేస్తారని,వాటిని హోటళ్లలో వాడటం నేరమని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిటి మాచన రఘునందన్ స్పష్టం చేశారు.శనివారం మాల్లో ఓ హోటల్లో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్లకు సరఫరా చేసే గ్యాస్ సిలిండర్లను కొన్ని ఏజెన్సీలు కాసులకు కక్కుర్తితో హోటళ్లకు చేరవేస్తూ దందా చేస్తున్నాయని ఆరోపించారు.డొమెస్టిక్ కస్టమర్లు రెండు మూడుమార్లు బుక్ చేసినా త్వరగా దొరకని గ్యాస్‌బండలు,హోటళ్లకు మాత్రం వెంటనే చేరతాయన్న ఫిర్యాదులు ఉన్నాయన్నారు.హోటళ్లలో 19కెజిల గ్యాస్ సిలిండర్లు వాడాలని రఘునందన్ స్పష్టం చేశారు.

# ప్రజలకు నీటి సమస్యను తీరుస్తున్న ఎమ్మెల్యే

**మునుగోడు,29మార్చి,(ప్రభాతవార్త):**



మునుగోడు నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో ప్రజలు వేసవికాలం కావడంతో తమ కనీస అవసరాలకు నీళ్లులేక ఇబ్బందులు పడుతుండటంతో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వాటర్ మోటార్‌లను అందించి సమస్యను తీర్చుస్తున్నారు.ఇందులో భాగంగా శనివారం ఎమ్మెల్యే,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిల సహకారంతో గ్రామంలో శనివారం వాటర్ మోటార్‌ను బిగించి నీరు పోయించి ప్రజలకు నీటి ఇబ్బందులను తొలగించారు.ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు బుడిగపాక రవి,మాజీ సర్పంచులు జనిగల మహేశ్వరి సైదులు,ముప్పం రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి వనం నిర్మల యాదయ్య,మాజీ ఉప సర్పంచులు గోదాలశంకర్‌రెడ్డి,బొడ్డు శంకరయ్య,మిల్క్‌సెంటర్ చైర్మన్ జనిగల ముత్యాలు,వంగూరి అశోక్,కదిర లింగయ్య,భైరగొండ సైదులు,వంగూరు శంకరయ్య,వంగూరి రామచంద్రం,మారయ్య, కట్కూరి మహేష్,వంగూరి నరసింహ,బుడిగపాక కాశయ్య, మద్ది యాదయ్య,దామోదర్‌రెడ్డి, లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ హెలికాప్టర్ కు వరి ధాన్యం అడ్డం..

### ధాన్యం తీయాలని తాహాసీల్దార్ ఆదేశం.

### ఎట్టకేలకు హెలిప్యాడ్ వద్ద దాన్యం తరలింపు

నేరేడుచర్ల, మార్చి 29 (ప్రభాతవార్త)

రాష్ట్ర భారీనీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలోని హెలిప్యాడ్ వద్ద రైతులు, వ్యాపారులు ఆరబోసుకున్న ధాన్యంను వెంటనే తొలగించాలని నేరేడుచర్ల తాసీల్దార్ సురిగిసైదులుసూచించడంతో తక్షణమే ధాన్యం ఎలా తరలించాలని వాగ్వివాదానికి దిగిన సంఘటన శనివారం నేరేడుచర్లలో జరిగింది వివరాల్లోకి వెళ్తే నేరేడుచర్ల పట్టణానికి చెందిన శ్రీవాణి పాఠశాల యజమాని కొణతం సీతారాంరెడ్డికి మిర్యాలగూడ కోదాడ రహదారికి ఆనుకోని పట్టణ శివారులోని హుజూర్ నగర్ రోడ్డులో స్థలం ఉంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా గతంలో హైలిప్యాడ్ ఏర్పాటు చేయడం కోసం అనువైన స్థలంగా గుర్తించిన అధికారులు ఆయన నుంచి అనుమతులు పొంది హెలిప్యాడ్ ను ఏర్పాటు చేశారు. ఇదే స్థలంలో ఇప్పటికే రెండు సార్లు



హెలిక్యాప్టర్ ల్యాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 30న హుజూర్ నగర్ పర్యటన నేపధ్యంలో స్థానిక ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించడానికి శనివారం సాయంత్రం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెలిక్యాప్టర్లో వస్తున్నట్లు మంత్రి చాంబర్ నుంచి ఉదయం షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో అధికారులు స్థలయజమాని నుంచి అనుమతులు పొందిన తరువాత రెవిన్యూ పోలీసులు హెలిప్యాడ్ స్థలానికి వెళ్లి చూడగా భూ యజమానికి సంబంధం లేని కొంత మంది రైతులు వ్యాపారులుఆ స్థలంలో మొత్తం ధాన్యం ఆరబోసుకున్నారు. దీంతో సబంధిత రైతులను పిలిచి తక్షణమే ధాన్యం మొత్తం ఇక్కడి నుంచి



తరలించి స్థలం మొత్తం ఖాళీ చేయాలని చెప్పగా. ఇప్పటికిప్పుడే వచ్చి ధాన్యం మొత్తం తొలగించాలంటే ఎలా సాధ్యపడుతుందని రైతులు అధికారులపైన వాగ్వివాదానికి దిగారు. మేము స్థల యజమాని నుంచి హెలిప్యాడ్ ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నామని, మీరు ఎట్టి పరిస్థితులో ధాన్యం తరలించాల్సిందేనని మున్సిపల్ పారిశుద్య సిబ్బంది సైతం ధాన్యం తరలించడానికి సహకారం అందిస్తారని చెప్పడంతో వివాదం సర్దుమనిగింది. ఎట్టకేలకు ధాన్యాన్ని తొలగించి మంత్రి హెలిక్యాప్టర్ ల్యాండ్ అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో టీవీ మీడియాలో ప్రసారాలు కావడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది,

# దేశంలోనే అద్భుతమైన పథకం సన్న బియ్యం పంపిణీ

### -ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపరచడమే లక్ష్యం

### -3.10 కోట్ల లబ్ధిదారులకు ఉపయోగం మంత్రి ఉత్తమ్

నేరేడుచర్ల మార్చి 29 (ప్రభాత వార్త)

దేశంలోనే అన్ని పథకాలు కన్నా అద్భుతమైన పథకాన్ని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాదఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు, ఆయన శనివారం సాయంత్రం నేరేడుచర్లలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 30న హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే ప్రారంభించనున్న సన్నబియ్యం పథకం కార్యక్రమం విజయవంతం కోసం ఏర్పాటుచేసిన నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణ రాష్ట్రంలో దొడ్డు బియ్యం పంపిణీ జరిగిందని, దీని ద్వారా 89 లక్షల కార్డులకు గాను 2.81 కోట్ల మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 10665 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు, ఈ దొడ్డు బియ్యం పంపిణీ తో లబ్ధిదారులు 80 నుండి 85 శాతంవరకు



ఉపయోగించకుండా పక్క దారులకు వెళ్తున్న విషయం విధితమేనని, ఈ వ్యవస్థను మెరుగుపరచడం కోసం ప్రతి ఒక్కరూ కడుపునిండా భోజనం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తుందని పేర్కొన్నారు, ఈ సన్న బియ్యం పథకంలో రాష్ట్రంలో3.10 లబ్దిదారులకు ఉపయోగపడుతూ సుమారు 80 శాతం మంది లబ్దిదారులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, ఈ పథకం హుజూర్ నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా ప్రారంభించే సమావేశానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ సమావేశానికి నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, గరిడేపల్లి, పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, నారపరాజు సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ ఎంపీపీలు భుక్య గోపాల్, పైడిమరి రంగనాథ్, మాజీ జెడ్ పి టి సి రాపోలు నరసయ్య, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరుసత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాలోత్ మోతిలాల్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నక్క రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికం రమేష్, బెల్లంకొండ నరసింహారావు, సప్పిడి నాగిరెడ్డి, బైరెడ్డి జితేందర్ రెడ్డి, రణపంగ నాగయ్య, చింతమల్ల సైదులు, యామిని వీరయ్య, కొణతం సీతారామరెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

హుజూర్నగర్ (గరిడేపల్లి), మార్చి 29, (ప్రభాతవార్త) :

హుజూర్నగర్ పట్టణానికి ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తుండటంతో అది కార యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇక్కడ నుంచే ప్రారంభించనున్నారు. దీనికోసం ప్రభుత్వ యంత్రాంగం అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతా సిద్ధం చేశారు. సభా ప్రాంగణాన్ని రాజీవ్ ప్రాంగణంగా నామకరణం చేశారు. రెండు రోజులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్లో మకాం వేసి కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. గత మూడు రోజులుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తో పాటు జిల్లా ఎస్పీ నరసింహ, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి హుజూర్నగర్ సి ఐ చరమందరాజు పట్టణంలోనే మకాం వేసి ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షి ంచారు.ఎస్పీ కే నరసింహ శనివారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, మార్గాలను, సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను, హెలిపాడ్ ప్రదేశాన్ని పరిశీలించినట్లు తెలిపారు. 1500 పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఇతర శాఖల సిబ్బందితో సమన్వ యంగా పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సభకు వచ్చే వాహనాల తో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ జామ్ జరగకుండా అవసరమైన చర్యలు



చేపట్టినట్లు తెలిపారు. వాహనాల మ, వాహనాల పార్కింగ్ ప్రణాళిక చేసినట్లు చెప్పారు. సభ ప్రాంగణానికి చేరుకునే విధంగా అన్ని మార్గాలలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభకు వచ్చేవారు తమ వాహనాలను ఆయా మార్గాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, పోలీసుల సూచనలు పాటించాలని ఆయన కోరారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, హుజూర్నగర్ సిఐ చరమందరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం తదితరులు

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ టౌన్, మార్చి 29, (ప్రభాతవార్త) :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినీ నటుడు స్వర్గీయ నందమూ రి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ తోనే బీసి బ హుజన వర్గాలకు రాజ్యాధికారం లభించిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలను హుజూర్ నగర్ పట్టణం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోదా డ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం తో పాటు టౌన్ హాల్ లో ఉన్న ఎన్టీ ఆర్ విగ్రహానికి పూలమాల లు వేసి పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాంతి స్థూపం వద్ద పేద ప్రజల సమక్షం లో కేక్ కట్ చేసి తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభా కాంక్షలు ప్రతి ఒక్కరికి తెలియ జేసి ఆయన మాట్లాడు తూ పేదలకు రెండు రూపాయల కు కిలో బియ్యం అందించడం మం డల వ్యవస్థ తో ప్రజలకు అందు బాటులో ప్రభుత్వ సేవలు జన త వస్త్రాలు, పేదలకు పక్కాభవ నాలు అందించి అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటు పడిన పార్టీ తెలుగుదేశం అన్నారు. బీసీ ,ఎస్సీ ,ఎస్టీ మైనార్టీ వర్గాల ను అసెంబ్లీకి పార్లమెంటు కు పంపిన ఘనత తెలుగుదేశం పా ర్టీ దేనని అన్నారు. తెలుగు దేశం పార్టీ హయాం లో ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను కూడా నేటి పాలకులు అమలు చేయడం తెలుగుదేశం పార్టీ ఘనతే అన్నారు. నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ బలో పేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు శీతల రోషపతి, చల్లా వంశీ, తమ్మిశెట్టి రాములు వల్లపు దాస్ కోటయ్య గౌడ్, పోలగాని సురేష్ గౌడ్, గుం డె బోయిన వెంకన్న యాదవ్, జక్కుల కిరణ్ యాదవ్, జింకల ఉపేందర్ యాదవ్, గుండు జానకి రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నదానం



నేరేడుచర్ల మార్చి 29 (ప్రభాతవార్త)

నేరేడుచర్లలో శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించారు, దాతల సహకారంతో సుమారు 500 మందికి అన్నదానం చేశారు , ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, వుటుకూరి నటరాజు, కొత్త లక్ష్మణ్ ,పోలిశెట్టి వెంకటేశ్వర్లు, గుండా సత్యనారాయణ, రాచకొండ రవి ,కందిబండ రవి , తడకమళ్ళ పరమేశం,కట్టమురిమధు, తాళ్లురి శ్రీను, జులురి అశోక్, జగినిశ్రీను ,గజ్జల కోటేశ్వరావు , పోతుగంటి సత్యనారాయణ, నిలా రాంమూర్తి మాశెట్టిమోహన్, ఉప్పుల కృపాకర్ ,బాలవెంకటేశ్వర్లు చారి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు ఉగాది , రంజాన్ వేడుకలు



నేరేడుచర్ల మార్చి 29 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల లోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది శ్రీ విశ్వాసునామ సంవత్సరం, రంజాన్ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఉగాది పండుగకు ప్రత్యేక రుచికరమైన వంటకాలు తయారు చేస్తారని వాటిలో ఆరు విభిన్న రుచులు వేప పువ్వులు, కారం, చింతపండు, మామిడికాయ బెల్లం , ఉప్పు కలిపి షడ్ రుచులు కల ఉగాది పచ్చడి తయారు చేస్తారని దేవాలయాలు, గృహాలు , దుకాణాల ప్రవేశ ద్వారాల వద్ద మామిడి తోరణాలు కడతారని విద్యార్థులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య డిజియం సుధాకర్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు ఆర్ఐ సుజిత హై స్కూల్ డీన్ విజయకృష్ణ ప్రైమరీ ఇన్చార్జి శిరీష ప్రీ ప్రైమరీ ఇంచార్జి శైలజ ఉపాధ్యాయ లు పాల్గొన్నారు

# మైనార్టీలకు అండగా ఉంటా

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త

తాను అధికారంలో ఉన్నా..లేకున్నా ఈ ప్రాంత అభివృద్దిలో సహకరిస్తూ ముస్లీం మైనార్టీ సోదరులకు అండగా ఉంటానని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, భారాస నియోజకవర్గ ఇంచార్జి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని సీతారాంపురం (చిన్నమసీదు)లో తన అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పవిత్ర రంజాన్ పర్వదినంసందర్భంగా ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సాయంత్రం ప్రార్ధన అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లీం మతపెద్దలతో కలిసి అయన పాల్గొని రంజాన్‌పై ప్రత్యేకతను తెలియజేశారు. సర్వమానవాళిసుఖ సంతోషాలతో ఉండేలా అల్లా దీవెనలు అందరికి ఉండాలన్నారు. అనంతరం పలువురు అలింగనం చేసుకొని అభినందనలు తెలుపుకున్నారు. ముస్లీం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేతిప్పన విజయసింహారెడ్డి, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, బిఅర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ, ఫ్లోలీడర్ ఇలియాస్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మగ్ధూంపాషా, నాయకులు ఎండి యూసుఫ్, అన్నబీమోజు నాగార్జునాచారి, యడవెల్లిశ్రీనివాస్‌రెడ్డి, పూనాటి లక్ష్మినారాయణ, తాజా మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్, గంగుల బిక్షంయాదవ్, పట్టణ బిఅర్ఎస్ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, మొండికత్తి లింగన్న, అయిల వెంకన్న, దినేష్, మాజీద్, ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనూ అమలు చేయాలి

## -లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి

## -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ,మార్చి 29 ప్రభాతవార్త

ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అరు గ్యారెంటిలను వెంటనే అమలు చేసి చిత్తశుద్దిని నిరూపించుకోవాలనిసిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలోఅయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బిసి, ఎస్అర్ఎస్‌పి, డిండి ఎత్తిపోతలపథకం, ఇతరసాగునీటి ప్రాజెక్టులకు నిధులు లేక నిలిచిపోయాయని, వెంటనే దీనిపై సమీక్షా సమావేశం నిర్వహించి నిధులు కేటాయించి ప్రాజెక్టులుపూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలోని లిఫ్టులను ప్రాజెక్టు అంతర్భాగంలోకి తీసుకొని ప్రభుత్వ నిర్వాహణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో ధాన్యం మార్కెట్లోకి వస్తుందని ధాన్యానికి మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం కారణంగా రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందడం లేదన్నారు. ఎల్అర్ఎస్, అస్తి పన్ను చెల్లింపు గడువు మరో నెల రోజుల పాటు పొడిగించాలన్నారు. అడవిదేవులపల్లిలో



సత్రశాలబ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లయితే వ్యవసాయం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు రెండు రాష్ట్రాలకు ప్రయోజకరంగా ఉంటుందని, ప్రజలకు దూరం తగ్గుతుందని, వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. అదే విధంగా డంపింగ్‌యార్డ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై ముఖ్యమంత్రి దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవినాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి, బావండ్ల పాండు, లక్ష్మినారాయణ, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో టిడిపి పటిష్టతకు కృషి చేయాలి

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



బడుగు బలహీనవర్గాలకు రాజకీయ అవకాశాలతో పాటు వారి సంక్షేమం, అభివృద్ధి కొరకు సిద్దాంత పరమైనవిధానాల అమలకు పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీ పటిష్టతకు తెలంగాణలోని పార్టీ శ్రేణులందరూ కృషి చేయాలనిపార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటి సభ్యులు, మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను అవిష్కరించిన అనంతరం స్థానిక కొత్తబస్టాండ్‌వద్ద గల ఎన్టీఅర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కన్వీనర్‌వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో స్థానిక ప్రాంతీయ అసుపత్రిలో రోగులకు, గర్భిణీలకు, బాలింతలకు పండ్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగు జాతి అత్మగౌరవం కొరకు అవిర్భవించిన తెలుగుదేశం పార్టీ హయంలోఅన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ది కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారుఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నసీరుద్దీన్‌బాబా, మండల కన్వీనర్ చిలకల వెంకన్నయాదవ్, పార్టీ కార్మిక సంఘం నాయకులు ఉప్పలపాటి గోపాలకృష్ణ, మచ్చ సైదులు, రమేష్‌నాయక్, అనంతర రాములు, నాగేందర్, ప్రభాకర్, శంకర్‌రావు, నవీన్, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రావు, లింగానాయక్, మాధవరెడ్డి, కాంతాచారి, సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు. ఘనంగా టిడిపి అవిర్భావ దినోత్స వం:మిర్యాలగూడ మండలం రాయినిపాలెంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవాన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకన్నయాదవ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయన వెంటపేర్ల వెంకన్న, పాపిరెడ్డి, మల్లయ్య, వెంకటేశ్వర్లు నిమ్మల రాములు, ప్రెసిడెంట్ లక్ష్మయ్యలున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సహకారంతో పేదల అభివృద్ధి, సంక్షేమే ధ్యేయంగా వారికిఅండగా ఉంటామని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో 20వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, పార్టీ 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డిలతోకలిసి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రాథోడ్, పాతూరు శరత్‌చక్రీతదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

# పాల్వాయి శ్రవంతి ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 29 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంతో పాటు జనగాంలోని కాశగూడెంలో బిఆర్ఎస్ ఆద్వర్యంలో శనివారం పాల్వాయి శ్రవంతిరెడ్డి ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలు విరమించే సమయంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎదటి తిరుమలేష్, బైకని సైదులు, తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అద్యక్షులు ఎస్కె బడేసాబ్, గడ్డం అంజయ్య, తండ యాదయ్య, బెల్లంకొండ నర్సింహా, మంచాల ఐలయ్య, ఏర్పుల సాయి, బొంగు బుచ్చయ్య, లోడె పక్కీరా, ముస్లీం నాయకులు చాంద్, నజీర్, కరీం, అజీమ్, షరీఫ్, రహీమ్, సలీం, మున్నా, హైమత్ తదితరులున్నారు.

# మున్సిపల్ కార్మికులకు చీరలు అందజేత

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



పవిత్ర పర్వదినం రంజాన్‌ను పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని 47వ వార్డు ఇంస్లాపురంలోశనివారం కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి ఏంఎ అలీమ్ అధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 47వ వార్డులో ఇప్పటి వరకు సుమారు 300మంది కుటుంబాలకు బియ్యం, నిత్యావసరసరుకులను నిరుపేద ముస్లీంలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. నిత్యం వార్డుల్లో సహృద్భావంతో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజంలో అదర్శంగా నిలుస్తున్నారు. అపదలో ఉన్న అభాగ్యులకు అపద్భాందవుడయ్యారని, సర్వసతీ పుత్రులకు తనవంతుగా అర్థిక సహకారం అందజేస్తూ విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు అభినందనలు

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్‌ను శనివారం సిపిఐ నాయకులు దీరావత్ లింగానాయక్, పోలేపల్లి ఉదయ్‌కుమార్‌లు పట్టణంలోని శంకర్‌నాయక్ నివాసంలో కలిసి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు. అనంతరం పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి వెంట దీరావత్ వాగ్యనాయక్, అజ్మీరా రాజు, జమ్ముల కోటయ్య, నాగయ్య, సైదులున్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మాడుగులపల్లి, మార్చి 29ప్రభాతవార్త

ౖ తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం ఆనాడు 1982 సంవత్సరంలో నందమూరి తారక రామ రావు స్థాపించి, అనతి కాలంలోనే, ఆంధ్ర రాష్ట్ర లో పార్టీని అధికారంలోకి తెచ్చి ఎంతో మంది నాయకులను, కార్యకర్తలను తయారు చేసి రాజకీయాలకు వన్నె తెచ్చిన పార్టీ, నాయకుడు నందమూరి తారక రామ రావు అని, పార్టీ ఏర్పాటు జరిగి నేటికీ 43 సంవత్సరాలు అవుతున్న సందర్బంగా, శనివారం నాడు మండలం లోని, తోపుచర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ను ఎగురావేసిన టీ టీ డీ పి ఆడహాక్ కమిటీ సభ్యులు జడ రాములు యాదవ్. కార్యక్రమం లో టీ డీ పి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రసూల్ ప్రధాన కార్యదర్శి అనంత రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి

**- రాష్ట్ర ప్రభుత్వం బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలి**

**- ముస్లిం మైనార్టీల శాంతియుత ర్యాలీ**





*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ముస్లిం వర్గాల సంక్షేమాన్ని దెబ్బతీస్తూ వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆ బిల్లును ఉపసంహరించుకోవాలని ము ఫ్తీ మహ్మద్ గౌసుద్దీన్ అన్నారు. శనివారం సాయంత్రం ఉపవాస దీక్ష ఉంటున్న ముస్లి ం మైనార్టీలు పెద్ద ఎత్తున ఉస్మానియా మజీద్ నుంచి ప్రధాన రహదారిపై బి ల్లును వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింలు ఎంతోమంది అమరులై దే శానికి స్వాతంత్ర్యం తీసుకు వస్తే ప్రజాస్వామ్య బద్ధంగా లౌకికపాలన చేయాల్సిన పాలకులు ముస్లిం సమాజాని న అణగదొక్కే విధంగా ప్రభుత్వపాలనను నిర్వహించ డం బాధాకరమన్నారు. దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం, రక్షణ కోసం పోరాడే, పోరాడుతున్న ఎంతో మంది ముస్లిం నాయకుల, ప్రజల మనోభావాలను, వా రిని ఆర్థికంగా అణిచివేసే విధంగా చర్యలు తీసుకోవడం మానుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే లక్షలాది ఎకరాల వక్ఫ్ భూమి ఆక్రమణలో ఉందని, దేశంలో అన్ని సామాజిక వర్గాల కన్నా ముస్లిం సామాజిక వర్గం రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నట్లు సచార్ కమిటి నివేదిక తెలిపిన విషయం కేంద్ర ప్రభుత్వ పాల కులు గమనించి ముస్లిం సంక్షేమానికి అడ్డు తగలకుండా సహకరించాలని ఈ విషయంలో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామ్య రాజకీయ పార్టీలు, మేధా వులు ముస్లింలకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు మన్సూర్ అలీ, బాజిఉల్లా, నజీర్, జానిపాషా, బిక్కన్, అలీ, మాజిద్, యా సిన్‌బాబా, రహీం, అక్బర్, ముస్తఫా, మొయిన్, మజీద్, నవాబ్ జానీ, రసూల్, నాగులు, యూసుఫ్, ముస్తఫా, జానీతోపాటు పెద్ద ఎత్తున ముస్లిం నాయకులుపాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి సభను జయప్రదం చేయాలి



*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త*

నేడు ఆదివారం రోజున జరిగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు తన్నీరు మల్లికారున్‌రావు పిలుపునిచ్చారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్డుల వారీగా వార్డు ఇంఛార్జులు, బూత్ కమిటి, మాజీ కౌన్సిలర్లు విధిగా సిఎం సభ విజయవంతం చేయడానికి జన సమీకరణ చేయాలని కోరారు. అలాగే సభ రోజున క్రమశిక్షణ కలిగిన కార్యకర్తల్లా ప్రతి కాంగ్రెస్ నాయకుడు సభ కార్యక్రమ నిర్వహణలో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు యరగాని నాగన్నగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ గొట్టె రామయ య్య, గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, అమర్‌నాథ్‌రెడ్డి, వీరబాబు, మజీద్, లక్ష్మల నాగేశ్వరరావు, పోతుల జ్ఞానయ్య, వెంకటరెడ్డి, గోవిందరావు, జక్కుల నరేందర్, బెల్లంకొండ శ్రీనివాస్, గంజి శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డికి ఆత్మీయ సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన సాముల రాంరెడ్డికి శనివారం పలువురు ఆయన సని హితులు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ చరిత్ర లో ఎక్కువసార్లు అందరి న్యాయవాదుల మద్దతుతో మరోసారి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సాముల రాంరెడ్డి ఎన్నిక కావడం సంతోషకరమన్నారు. ఆయన తి రుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా పనిచేసి తెలంగాణ ప్రాంతానికి చెందిన ఎంతో మందికి వెంకటేశ్వరస్వామి దర్శనం చేసేందుకు అవకాశాలు ఇప్పిం చారని కొనియాడారు. ఆయన భవిష్యత్‌లో ఉన్నతమైన పదవులు పొంది రాణించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఐఎన్‌టియుసి రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఈడ్పుగంటి సుబ్బారావు, టిపిసిసి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, కె. నాగేశ్వరరావు, పారుపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీలకు సౌకర్యాలు కల్పించాలి



*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పి ంచాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. శనివారం వివిధ ప్రాంతాలకు కూలీ నిమిత్తం వెళుతున్న వ్యవసాయ కూలీలతో ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేద కుటుంబాలకు చెందిన కూలీలు పత్తి, మిర్చి తదితర పనుల కోసం 20 నుంచి 30 కిలోమీటర్లు దూరం చింతలపాలెం, దొండపాడు, మల్లారెడ్డిగూడెం, రఘునాథపాలెం, బేతవోలు, హనుమంతులగూడెం, పాలకీడు గ్రామాలకు వెళ్లి కూలీ పనులు చేసుకుంటున్నారని అలాంటి వారి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వసతులైన ప్రమాద భీమా, మినీ బస్ సౌకర్యం క లి ్పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి నాయకులు గుండెబోయిన వెంకన్నయాదవ్, రవి, సాముల కోటమ్మ, అమరారపు స్వరూప, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంతోపాటు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చి గ్రామీణ కార్మికులకు రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు అలాగే సొంత జాగాఉన్న వారికి గృహం నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలకు గతంలో ఉన్న ఆర్టీసి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు షేక్ ఖాసిం, చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చింతకుంట్ల వీరయ్య పాల్గొన్నారు.



## ఎండిఆర్ పాఠశాల 16వ వార్షికోత్సవం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎండిఆర్ పాఠశాల 16వ వార్షికోత్సవంతోపాటు ఉగాది పండుగ ముందస్తు వేడుకలు శనివారం పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యేక సాంస్కృతిక, నృత్యప్రదర్శనలు, నాటికలు నిర్వహించారు. అలాగే ఉగాది పండుగ రోజు నిర్వహించే పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడివిశిష్టత తెలిపే సాంప్రదాయ వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలతో చదు వుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. దేశ సంస్కృతిలో భాగంగా పండుగ సాంప్రదాయాలను తెలుసుకోవడం, ఆచరించడంద్వారా దేశ ఐక్యతను ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీస్తూ వారి అభివృద్ధికి అవసరమైన విద్యాబోధన అందిస్తూ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో పి.నర్సిరెడ్డి, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం



*నేరేడుచర్ల మార్చి 29 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని నేరేడుచర్ల లో ఘనంగా నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్ టి రామారావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాల క్రితం నందమూరి తారక రామారావు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో స్థాపించి కేవలం తొమ్మిది నెలల వ్యవధిలోనే అధికారంలోకి వచ్చి దేశ చరిత్రలో నిలిచిందని టీడీపీ పార్టీ రాక ముందు ప్రజాస్వామ్యం అంటే ఏంటో రాజకీయం అంటే ఏంటో సామాన్యులకు తేలిసేది కాదని ప్రజల హృదయాల నుండి వచ్చిన పార్టీ అని నేడు దేశాన్ని శాసిస్తున్న పార్టీ అనీ ఎన్ టి రామారావు ఆశయ సాధనకు అధినేత చంద్రబాబు నాయుడు ఆలోచన విధానం వల్లనే ఇన్నాళ్లు పార్టీ చెక్కు చెదరలేదని అన్నారు, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీనే ప్రజలు ఆదరిస్తారని బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు పొనుగోటి జంగారావు , నేరేడుచర్ల టౌన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి చందమళ్ళ వెంకన్న కుంకు రాజేష్ చౌదరి యడవల్లి వెంకటకృష్ణ బెజ్జం నాగయ్య వలికి లక్ష్మయ్య చిలకరాజు సైదులు బాస్కర్ నాయక్ వెంకన్న రాజారావు షేక్ సైదా షేక్ మీరా పే!!రం దాసు జానికి రాములు కామళ్ళ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు

*నేరేడుచర్ల మార్చి 29 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంపులగం బండ తండ ప్రాథమికపాఠశాలలో శనివారం నూతన తెలుగు సంవత్సర, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, విద్యార్థుని విద్యార్థినులు హర్యాన వేషధారణలో అలరించి ఆకట్టుకున్నారు, మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బట్టు మధు లు పిల్లల యొక్క వేషధారణ ను అభినందించి, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని సక్రమంగా విద్యనభ్యసించి ఉద్యోగుల భవిష్యత్తును ఏర్పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుపి శ్రీధర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీ ఉషారాణి , వరప్రసాద్ జగనాతండ ప్రధాన

## ఆర్యవైశ్య సంఘం అన్న ప్రసాద వితరణ



రాజాపేట, మార్చి 29 ప్రభాతవార్త

మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, మాశెట్టి శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్ కుమార్, గంగిశెట్టి రాజు, నంగునూరు కృష్ణమూర్తి, సింగారం పెంటయ్య, మొలుగు సోమలింగం, ఇమ్మడి నర్సింలు, పుసునాల సాయి కృష్ణ, నంగునూరు సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద పట్టణ శాఖ అధ్యక్షులు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.

## నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



రాజాపేట మార్చి 29 ప్రభాతవార్త

రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త పర్యవేక్షణలో నూతన సంవత్సరం శ్రీ విశ్వా వసునామ పంచాంగం ఆవిష్కరణ శనివారం నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నంగునూరు రాజు ఇతర సభ్యులచే చేపట్టారు. ప్రతి ఒక్కరికి శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రముఖ వాస్తు పండితులు పబ్బోజు శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో , మాశెట్టి శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్ కుమార్, గంగిశెట్టి రాజు, నంగునూరు కృష్ణమూర్తి, సింగారం పెంటయ్య, మొలుగు సోమలింగం, ఇమ్మడి నర్సింలు, పుసునాల సాయి కృష్ణ, నంగునూరు సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, ఉప్పల రమేష్ పాల్గొన్నారు.

## ప్రజలు సమస్యలు పరిష్కరించాలి



ఆలేరు మార్చి 29 ప్రభాతవార్త

ఆలేరు పురపాలక సంఘం ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం రోజున సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం కమిషనర్ బి. శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్ లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ఏ ఎగ్బల్, మోరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పోలు, గనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి మహేష్, చెక్క పరశురాములు, దార్ల సిద్ధులు, కటకం సుదర్శన్, మోరిగాడి లక్ష్మణ్ , అశోక్, ఘనగాని రాజు, గొడుగు దాసు, యాసారపు ప్రసాద్, మొరిగాడి స్వరూప, అయిలి చంద్రకళ, అంజమ్మ ,ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ కోశాధికారిగా పాపయ్య

తుర్కపల్లి, మార్చ్ 29 ప్రభాత వార్తె



హైకోర్టు అడ్వకేట్ అసోసోయేషన్ కోశాధికారిగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెద్దకుల పాపయ్య ఎన్నికయ్యారు. మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది పెద్దాకుల పాపయ్య ఉన్నత పదవి పొందడం పట్ల మండల ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

రాజాపేట, మార్చి 29 ప్రభాతవార్త



గోర్ బోలి భాషను రాజ్యాంగంలో 8 వ షెడ్యూల్లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు ధన్యవాదాలు తెలుపు తూ శనివారం పుట్ట గూడెం గ్రామానికి చెందిన రాంజీ నాయక్ చౌహాన్ వారి చిత్రప టానికి పాలతో అభిషేకం చేసి కృతజ్ఞతలు చెప్పారు. గిరిజన ,బంజారాల భాష అయిన గోర్ బోలికి రాజ్యాంగంలో చేర్చి ప్రాముఖ్య కల్పించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ఎవరు పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి గిరిజన బంజారాల పక్షాన నిలబడ్డారన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంటులో గోర్ బోలీ భాషను రాజ్యాంగంలో చేర్చే బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం తెలిపే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్ల వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్య నాయక్, తుర్కపల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, పోచంపల్లి మండలఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీహరి నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్, శ్రీకాంత్ నాయక్, మురళీ నాయక్ తదితరుల పాల్గొన్నారు.

## రఘునాథపురంలో పౌర హక్కుల దినోత్సవం

రాజాపేట, మార్చి 29 ప్రభాతవార్త

రాజాపేట మండల0 రఘునాథపురం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా కులరహిత వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల్ ఎం. ఆర్. ఐ. పల్లెపాటి నరసింహులు, రాజాపేట పోలీస్ బృందం ఏఎస్ఐ ప్రకాష్, గ్రామ పెద్దలు యువకులు చల్లూరు పోచయ్య, కలకుంట్ల ఉప్పలయ్య, కలకుంట్ల పోచయ్య, దొంకెన భాస్కర్, కలకుంట్ల సంపత్, కలకుంట్ల రామచంద్రం, కలకుంట్ల కరుణాకర్, కలకుంట బాలస్వామి, శాగ రాజీవ్, జంగ ప్రశాంత్, కలకుంట్ల సతీష్, కలకుంట్ల చింటూ పాల్గొన్నారు.

## రాజపేట గ్రామపంచాయతీ తై బజార్ వేలంపాట

రాజాపేట, మార్చి 29 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాజాపేట లో ప్రతి గురువారం జరిగే తై బజార్ వేలంపాట ఏప్రిల్ 4వ, తేదీన ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన పత్రికా ప్రకటనల విడుదల చేస్తూ మాట్లాడారు. వచ్చే సంవత్సరం మార్చి 31వ, తేదీ వరకు 12 నెలల పాటు కాల పరిమితి ఉంటుందని వేలంపాటలో పాల్గొనేవారు 10వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, వేలంపాట దక్కించుకున్న వారు వెంటనే 25!! డబ్బులు చెల్లించాలని తెలిపారు. మిగతా డబ్బులు సెప్టెంబర్ లోగా చెల్లించాలని లేనిపక్షంలో తైబజార్ వేలంపాట రద్దు చేయబడుతుందన్నారు. షరతులకు లోబడి తై బజార్లలో వసూలు చేయాలని ఆయన చెప్పారు.

## విద్యుత్ ఓవర్ లోడ్ సమస్య పరిష్కారం

తుర్కపల్లి, మార్చ్ 29 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తండ లో విద్యుత్ ఓవర్ లోడ్ కారణంగా తండాలో శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తండావాసులు విద్యుత్ సమస్యను మండల విద్యుత్ అధికారి బిక్షపతి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి 25 కే.వి ట్రాన్స్ఫారం అందించి విద్యుత్ సమస్యను పరిష్కరించినట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోతు సుధాకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ రాజబాలి, అసిస్టెంట్ లైన్మెన్ సాగర్ నాయక్, సురేష్ నాయక్ ,గుగులోతు శంకర్ నాయక్ ,తండావాసులు పాల్గొన్నారు

## పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆలేరు, మార్చి 29 ప్రభాతవార్త

పట్టణం ఆరవ వార్డు బహదూర్ పేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్ కవితల కుమార్తె రోహిత్ అజయ్ ల పెళ్లి రోజు వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. అనంతరం మంతపురి గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పుర్ శంకరయ్య ,గుట్ట పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, శంకర్, సారాబుడ్ల వెంకట్ రెడ్డి, నర్సింహులు, జహంగీర్, శివకుమార్, సంపత్,జెట్టా బాల నరసయ్య, కూళ్ల వెంకటేష్, వట్టిపల్లి సిద్దిరాజు, లక్ష్మణ్, రాములు, , సిద్దిమల్లి, మొగిలి మల్లయ్య ,చిన్నం యాదగిరి, వస్పరి మల్లికార్జున్,ఎల్లేష్, సంగి మైసయ్య, పల్లె మహేష్, సంగి నాగరాజు పాల్గొన్నారు




## సీసీ రోడ్డు పనుల ప్రారంభం

తుర్కపల్లి, మార్చి 29 ప్రభాతవార్త



త్తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఎన్ఆర్ఈ జీఎస్ 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శనివారం కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు బొత్త రాములు ప్రారంభించారు. ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ,ఓ బి సి గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి తిరుపతి, కుంభ వెంకటేష్, ఆవుల వెంకటేశం, ఆవుల కృష్ణమూర్తి ,ఆలేటి శ్రీశైలం, బ్యాగరి అశోక్ బొత్త నకయ్య, బొత్త మామిడి శెట్టి మహేష్ బొత్త మల్లయ్య కొత్త దయానంద్ కూతురు సత్తయ్య ,కుమ్మరి బాల నరసింహ పాల్గొన్నారు

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ఆలేరు, మార్చి 29 ప్రభాతవార్త



ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేట్ చౌరస్తా వద్ద తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మాల్ రెడ్డి సాంబిరెడ్డి ,రాచర్ల నరసింహులు, భోగ సంతోష్,,వాసాల బిక్షపతి, కుడికాలు రాజేష్,తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఆర్ఎస్ గడువును పొడిగించాలి

ఆలేరు, మార్చి 29 ప్రభాతవార్త

ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ గడువును పొడిగించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించి ప్రజలకు వెసులుబాటు కల్పించాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎల్ఆర్ఎస్ పాలసీను తీసుకువచ్చి ప్రజలకు వెసుకులబాటు కల్పిస్తే ఆనాడు ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజల సొమ్మును ఎల్ఆర్ఎస్ పేరు మీద లూటీ చేస్తున్నారని ఆరోపించారని గుర్తు చేశారౌ కాంగ్రెస్ ప్రభుత్వం 25శాతం ఆశ చూపి ప్రజల ముక్కు పిండి వసూలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి షాది ఖానా సమీపంలో ముస్లిం మైనారిటీ కమిటీ హాల్ కోసం శిలాఫలకం వేసి శంకుస్థాపన చేస్తే పనులు ప్రారంభించలేదన్నారు. ఆలేరులో ప్రజలకు త్రాగునీరు అందించకపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రాబోవు కాలంలో గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లి నరసింహులు, ఎగ్గిడి సిద్ధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కార్యదర్శి పై చర్య తీసుకోండి

రాజాపేట, మార్చి 29 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామము చెందిన పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ మూడు రోజులుగా విధులకు గైర్హాజరవుతున్న ట్లు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తాజా మాజీ సర్పంచి గాడిపల్లి శ్రవణ్ కుమార్ ఎంపీడీవోకు శనివారం లేఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

రాజపేట, మార్చి 29 ప్రభాతవార్త

రాజాపేట గ్రామం లో నరిశెట్టి కరుణ (సుభాష్ నగర్ ) శనివారం మృతి చెందగా కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ 5000 ఆర్థిక సహాయం అందజేసారు.ఈ కార్యక్రమం లో ఊట్కూరి అశోక్ గౌడ్, దాచేపల్లి శ్రీనివాస్, బెడిద కృష్ణ, అంకతి భాస్కర్, దిడ్డి నర్సింలు, చింతం వేణు, కుంట కర్ణాకర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## బీసీ పోరు గర్జన పోస్టర్ ఆవిష్కరణ

తిరుమలగిరి మార్చి 29 ప్రభాతవార్త

.ఏప్రిల్ 2 న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరిగే బీసీ గర్జన విజయవంతం చేయాలని తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల పోరుగర్జన పోస్టర్ ను శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాల ఉద్యమ పోరాటాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన నిర్వహించి విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను ఈనెల 17న రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం, ఆ బిల్లులను అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి సిపిఐ, ఎంఐఎం,తో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించయన్నారు. ఈ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించినందుకు బీసీ సంక్షేమ సంఘం ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అసెంబ్లీలో ఆమోదించిన ఈ రెండు బిల్లులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపించిన విద్యా , ఉద్యోగ, రాజకీయ బిల్లులకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో



ప్రవేశపెట్టిన రిజర్వేషన్ బిల్లులకు చట్టం చేసి ఆమోదించాలన్నారు. లేకపోతే దేశవ్యాప్తంగా ఓబీసీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో దేశవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు. పోరుగర్జన సభను విద్యార్థులు, యువకులు, కళాకారులు, ఉద్యోగులు, సబ్బండ వర్గాలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొత్తగట్టు మల్లయ్య, వంగరి బ్రహ్మం,ముద్దంగుల యాదగిరి, పులిమామిడి సోమయ్య, పులిమామిడి బిక్షం, కాసాని శ్యాం యాదవ్, అంబటి మహేష్ గౌడ్, సుంకరి కిరణ్, శీలం ఉపేందర్ గౌడ్, గూడూరు వెంకన్న, మద్దూరి శేఖర్, రవి, శ్యామల రమేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కుడకుడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్దుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. కుడకుడ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్దులకు సువెన్ ఫార్మా అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జరిగిన నోట్ పుస్తకాలు, పరిక్ష ఫ్యాడ్ ల పంపిణీ కార్యక్రమం లో కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సువెన్ ఫార్మా ,అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పరిక్ష ప్యాడ్ లు, షూస్ , టై బెల్ట్ అందజేయడం హర్షణీయమని అన్నారు. స్ధానిక కుడకుడ గ్రామంలోని పేద విద్యార్దులు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. నేడు విద్య, వైద్యం ఖర్చులు పెరిగి మద్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి ఫీజుల సమస్యలు లేకుండా ఉత్తీర్ణత కలిగిన ఉపాధ్యాయులు భోధన అందిస్తున్నారని, కావున పేద మద్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. కుడకుడ ప్రభుత్వ పాఠశాల నందు గ్రౌండ్ మరియు టాయిలెట్



ల నిర్మాణం చేయడానికి మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దృష్టి కి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, స్థానిక మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, సునీల్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, సువెన్ ఫార్మా హెచ్ ఆర్ హెడ్ వెంకటరమణ, పిఆర్ వో సైదులు, అక్షర రాంరెడ్డి, కాళిదాసు, పాఠశాల ఇంఛార్జ్ హెచ్ ఎమ్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



హెచ్పిసిఎల్ ఆయిల్ టాంకర్స్ డ్రైవర్స్ ను తొలగించినందున వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలో హెచ్పిసిఎల్ డిపో ముందు సిపిఐ, ఎఐటియుసి నాయకత్వన అనుబంధ ప్రజాసంఘాలు పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి యాజమాన్యానికి వర్కర్లతో సంబంధం లేకున్నా కక్ష సాధింపు చర్యలతో ట్రాన్స్పోర్ట్ యజమాన్యం వర్కర్లు మాట్లాడుకొని సమస్య పరిష్కారం చేసుకున్నప్పటికీ ట్రాన్స్పోర్ట్ యజమాన్యాన్ని ఒత్తిడికి గురిచేసి అన్యాయంగా 16 మందిని తొలగించి ఇద్దరు డ్రైవర్లని హెచ్పీసీఎల్ డీజీఎం పేరుతో 20 రూపాయల బాండ్ పై యూనియన్ తో సంబంధం లేకుండా బెదిరించి ఒప్పించి రాయించుకుని విధుల్లోకి తీసుకోవడం జరిగిందని వారన్నారు. కార్మిక హక్కులను భంగం పరిచే విధంగా యజమాన్యం ప్రవర్తిస్తూ కార్మికులను బెదిరిస్తున్న యాజమాన్యం వైఖరిని ఖండిస్తూ తక్షణం తొలగించిన డ్రైవర్ ఎలాంటి షరతులు లేకుండా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్పోర్ట్ యజమాన్యం వర్కర్ల మధ్య జరిగిన ఒప్పంద ప్రకారంగా జీతాలు చెల్లించాలని సమ్మె కాలంలో జీతాలు యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ధూళిపాల ధనంజనాయుడు, రేమిడాల రాజు, ఏఐటీయూసీ అధ్యక్షులు జడ శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, రాజారామ్, చామల అశోక్, సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాపిరెడ్డి, ఖమ్మంపాటి రాము రేగట్టి లింగయ్య, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు దేవ్వర మల్లేశ్వరి, లక్ష్మి మ్మ, దంతాల పద్మ రేఖ, పొదిల వెంకటమ్మ హేమలత, వాడపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా కేంద్రం విద్యానగర్ లో శనివారం100 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ పంపిణీ ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ముస్లిం ఇంట పండుగ వాతావరణ నింపేలా రంజాన్ తోపాను పంపిణీ చేశామని అన్నారు. పేద ముస్లింలకు నిత్యవసర సరుకులు, బట్టలు, బియ్యం అందజేయడం ఒక ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులు అవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన అన్నారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని ఆయన పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి వెంకటేశ్వర్లు, మిరియాల కృష్ణమూర్తి, మీల వంశీ, మిరియాల శివకుమార్,బెజ్జగం పని, మిట్టపల్లి రమేష్, నల్లపాటి రమేష్, మంచాల శ్రీనివాస్, బద్దం రాజిరెడ్డి, తాటిపర్తి మాధవరెడ్డి, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, బద్దం మధుకర్ రెడ్డి, ఉల్లి రామాచారి, కోసుల శ్రీనివాస్, జాకీర్ బాయ్, హబీబ్,లతీఫ్, బాబా, కుక్కడపు బిక్షం, ఇస్మాయిల్, సందీప్, అనిల్, వేణు, కార్తీక్, రసూల్, జావిద్, మేడిగా ఉమా, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి బార్ అసోసియేషన్ కార్యదర్శి పర్వీన్

తిరుమలగిరి మార్చి 29 ప్రభాతవార్త.



తుంగతుర్తి బార్ అసోసియేషన్ కార్యదర్శిగా తిరుమలగిరి మండల కేంద్రం చెందిన ఎండి పర్వీన్ ఎన్నికైనారు 202526 సంవత్సరము గాను జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఎండి హరివిన్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కు సహకరించిన తన తోటి న్యాయవాదులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపేరు. తుంగతుర్తి పరిధిలో ఉన్న న్యాయవాద సవ ఎస్యలను పరిష్కరిస్తానని, కొత్త కోర్టు బిల్డింగ్ కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పేదలకు, మహిళలకు ఉచిత న్యాయ సేవ చేస్తానని పర్వీన్ తెలిపారు.

## పోటీలకు ఎంపికైన గుండ్ల ప్రసాద్

తిరుమలగిరి మార్చి 29 ప్రభాతవార్త.



బీహార్ లో జరుగుతున్న జాతీయస్థాయి జూనియర్స్ హ్యాండ్ బాల్ పోటీలకు తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన గుండ్ల ప్రసాద్ ఎంపి కయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో కరీంనగర్ జట్టు ప్రథమ స్థానంలో నిలవ్వడతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక య్యాడు. గుండ్ల ప్రసాద్ ఇంటర్మీ డియట్ మొదటి సంవత ్సరం సైనిక్ స్కూల్ రుకుమాపూర్ చొప్పదండిలో చదువుతున్నాడు. అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కాగా సూర్యాపేట జిల్లా నుండి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా తల్లిదండ్రులు గుండ్ల వెంకటయ్య మల్లమ్మ. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




రంజాన్ ,ఉగాది పండుగలు సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా ప్రజలు పండుగల శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సోదరులు రంజాన్ సందర్భంగా చేసిన ఉపవాస దీక్షలు ప్రత్యేకమైనవి అన్నారు. రెండు సాంప్రదాయమైన పెద్ద పండుగలు రంజాన్, ఉగాది పండుగలు ఒకేసారి వస్తున్నందున ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో ఉత్సవంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు. ఇతరుల మనోభావాలను ఎవరు కూడా కించపరచవద్దని అన్నారు. పండుగల సమయంలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఎలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దు, సోషల్ మీడియా నందు పెట్టవద్దు అని హెచ్చరించారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్

తుంగతుర్తి.మార్చి 29.
ప్రభాతవార్త



తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గ ప్రజానీకానికి విశ్వావసు సంవత్సర నూతన ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల కు రైతులకు నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని పాడిపంటలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. నియోజకవర్గంలో శాంతి సౌభ్రాతృత్వాలు పెంపొందాలని కోరారు

# బస్వాపురం రిజర్వాయర్ నుంచి చౌటుప్పల్‌కు తాగునీరు అందించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి జహాంగీర్

*చౌటుప్పల్, మార్చి 29 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి తాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ఆర్డిఓ కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం ఆర్డిఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతడుతూ అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రెట్టింపు పెన్షన్, ప్రతి నెలా మహిళలకు రూ.2500ల ఇలా గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. చౌటుప్పల్ మండలంలోని లావుని పట్టాలు పట్టా భూములు ధరణి నిషేదం జాబితాలో ఉన్నందున రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. వంద పడకల ఆస్పత్రిని వెంటనే నిర్మించి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా అందుబాటులోకి తీసుకరావాలన్నారు. పాలమూరు రంగారెడ్డి గోదావరి కృష్ణా జలాలను ఈ మండలానికి అందించి తాగునీటిని శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. పిల్లాయిపల్లి కాలువ నుంచి పిల్ల కాలువల నిర్మాణం చేపట్టి గొలుసుకట్టు చెరువులను నింపడంతో ఈ ప్రాంతంకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం నిధులు కేటాయించి పరిష్కరించాలన్నారు. రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణ మాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఎండి.పాషా, రాగిరి కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, బోదాసు వెంకటేశం, ఆదిమూలం నందీశ్వర్, కొండె శ్రీశైలం, పల్లె మధుకృష్ణ, చిరిక అలివేలు, రత్నం శ్రీకాంత్, గండని మహేష్, జక్కిడి రమణారెడ్డి, కంచర్ల రాజు, మహేష్, రాజు, బాలరాజు, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, శివకుమార్, ఎలుకరాజు యాదగిరి, బాలరాజు, అశోక్, లక్ష్మారెడ్డి, భూపాల్‌రెడ్డి, మహేష్, రవికుమార్, బుచ్చిరెడ్డి, కుమార్, అంజయ్య, శ్రీను, పద్మ, సత్తమ్మ తదితరులున్నారు.

# తెలుగు బాషలోనితరంగాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

*చౌటుప్పల్, మార్చి 29 ప్రభాతవార్త*



తెలుగు బాషలోని మాధుర్యం మాట్లాడుతున్నప్పుడు వెలువడుతున్న ధ్వని తరంగాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం ఉప కుల పతి ప్రొ॥అలిసేరి గోవర్ధన్ అన్నారు. చౌటుప్పల్‌కు చెందిన అక్షర కళా భారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ 31వ వార్షిక, శ్రీ విశ్వావసు నామ ఉగాది కవి సమ్మేళన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా॥కూరేళ్ల విఠలాచార్యతో కలిసి ఆయన ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్షట సేవా, అక్షర సాహితి, ఆధ్యాత్మిక సేవా, సిద్ధాంత కౌముది, యక్షగాన కళారత్న, పురోహితరత్న, రాచకొండ అనంత ఆచార్య పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ భాషకు లేని ప్రత్యేకత తెలుగు భాషకు ఉన్నందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల్లో కొంత వరకు తెలుగు ఎడల అభిమానం ఉన్నప్పటికీ ఉన్నత ఉద్యోగాలు సాధించుటకు ఆంగ్ల మాధ్యమం అవసరమని అపోహల్లో పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు గుర్తిదంచాలన్నారు. సామిత్య సంస్కృతిక సంస్థలు ప్రజల్లో అవగాహన కలిగించేలా కృషి చేయాలన్నారు. అక్షర సేవా పురస్కార గ్రహిత గుమ్మి రాంరెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో ఇంకను జానపద కళలు జీవముతో ఉండడానికి సామాజిక సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. బాష సాహిత్య కళలు రచనలు వెలుగులోకి రావాలన్నారు. అక్షర సాహిత్య పురస్కారం గ్రహిత డా॥దాసోజు పద్మవతికి, వనం చంద్రమౌళికి శ్రీక్రోది నామ అక్షర సేవా పురస్కారం, దండమూడి శ్రీచరణ్‌కు శ్రీనామ అక్షర సాహితీ పురస్కారంలను ఈ సందర్భంగా అందజేశారు. ఆద్యాత్మిక సేవా పురస్కారం సంస్థాన్‌నారాయణపురంకు చెందిన సాదు వెంకన్నకు, యక్షగాన కళా రత్న పురస్కారంను యాట వెంకటేశంకు, పురోహిత రత్న రాచకొండ అనంత చార్య పురస్కారంను సంగారెడ్డికి చెందిన మహ్మద్ షరీఫ్‌కు, హైద్రాబాద్‌కు చెందిన రమాదేవి కులకర్ణిలకు సంస్థ అధ్యక్షులు మోటె సత్తయ్య అధ్యక్షతన జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సంస్థ కోశాధికారి బడుగు శ్రీరాములు, ఉపాధ్యక్షులు కానుగు వెంకటయ్య, గట్టు రవి, పున్న సత్యనారాయణ, షేక్ కాజా యూసుఫ్, గుండు వెంకటేశం, గోశిక బాల నర్సింహా, సునిత విద్యా రాణి, జయప్రకాష్, మేడి యాదయ్య, బడుగు మాణిక్యం, ముప్పిడి సైదులుగౌడ్, సమాచారహక్కు చట్టం జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్, సీతారామచంద్ర స్వామి ప్రధాన అర్చకులు పెద్ద సుధాకర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 29 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆద్వర్యంలో శనివారం శేరిగూడెంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. అమలుకు నోచుకోని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి నేడు పేద, మధ్య తరగతి ప్రజలను మోసగిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆరు సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. సేకరించిన ధరఖాస్తులను తహశీల్దార్, ఆర్డిఓ, కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు భాస్కర నర్సింహా, వంగరి రఘు, ఏనాల తిరుమల్‌రెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, ఒర్సు విజయ్, ఎలిజాల శ్రీను, బూస శ్రీనివాస్, గుండె మల్లేశం, గూడూరు మంజునాథ్‌రెడ్డి, శివ, సింగం నాగరాజు, వర్ధం రాజు తదితరులున్నారు.



## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 29 ప్రభాతవార్త*

తెలుగు ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత టిడిపి ఆవిర్భావంతోనే సాధ్యమైందని టిడిపి మండల అధ్యక్షులు కుందారపు యాదయ్య అన్నారు. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించిన అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీపతి రాంరెడ్డి, కొలను వేణుగోపాల్‌రెడ్డి, గుమ్మడి అంజిరెడ్డి, తుమ్మల శేఖర్‌రెడ్డి, భగవంత్, కుకుడాల గోవర్ధన్‌రెడ్డి, మంగ నర్సింహా, బొల్లం జగదీష్, ఊరచిన్న, కొర్ల సత్తిరెడ్డి, చిలువేరు లక్ష్మణ్, ముత్యాల భిక్షపతి, ముత్యాల నర్సింహా, జనగాం కిష్టయ్య, రాజారాం, బొడిగె నర్సింహా, శంకరయ్య,మొగుదాల రాములు, నీళ్ల లవయ్య తదితరులున్నారు.




## ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపినమండల తాసిల్దార్

*తిరుమలగిరి మార్చి 29 ప్రభాతవార్త*



,ఉగాది పండుగలు సందర భంగాతిరుమలగిరి మండలం తాసిల్దార్ హరిప్రసాద్ ప్రజలు పండుగల శుభాకాంక్షలు తె లిపారు. ముస్లిం సోదరులు రంజాన్ సందర భంగా చేసిన ఉపవాస దీక్షలు ప్రత్యేకమైనవి అన్నారు. రెండు సాంప్ర దాయమైన పెద్ద పండుగలు రంజాన్, ఉగాది పండుగలు ఒకేసారి వస ్తున్నందున ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో ఉత్సవంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఇతరుల మనోభావాలను ఎవరు కూడా కించపరచవద్దని అన్నారు. పండుగల సమయంలో ప్ ఎలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దు, ఆయన చెప్పారు హిందువులకు పెద్ద పండుగ తో పాటు నూతన సంవత్సరం కాబట్టి ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా టిడిపి 43వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, మార్చి 29 ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ 43వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను స్థానిక టిడిపి మండల పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని టిడిపి పార్లమెంట్ ఇంచార్జీ కుందారపు కృష్ణమాచారి ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పార్టీ ఆవిర్భవించిన 9 మాసాల్లోనే తెలుగు ప్రజల హుదయాలను దోచుకుని అధికారంలోకి వచ్చిన ఘనత టిడిపి, ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడదామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, నల్ల పర్వతాలు, వర్కాల వెంకటేశం, గుమ్మడి అంజిరెడ్డి, మారగోని అశోక్, ఎట్ల రామిరెడ్డి, తడక కోటేశ్వర్‌రావు, గుర్రం నర్సింమా, నూనె వెంకటేశం, ఉపేంద్రాచారి, ముత్యాల పాపిరెడ్డి, యాట వెంకటేశం, సింగిరెడ్డి సురేందర్‌రెడ్డి, బోసి నరసింహా, దాచెపల్లి శ్రీమన్నారాయణ, గుర్రం యాదగిరి, ఆకుల శంకరయ్య, ఎర్ర అశోక్ తదితరులున్నారు.

## ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు

*చౌటుప్పల్, మార్చి 29 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని బంగారిగడ్డ షాదీఖానాలో శనివారం ముస్లీం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం సోదరులు అత్యంత పవిత్రంగా రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాసాలు ఉంటూ వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ హరిక్రిష్ణ, ట్రాన్స్‌కో ఎఈ సతీష్, మునుగోదడు నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, బ్లాక్ కాంగ్రెష్ అద్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, మాజీ కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి, నాయకులు అన్నుబాయి, కానుగుల వెంకటయ్య, ఎండి.ఖలీల్, ఎజాస్, ఎండి.చాంద్‌పాషా, వర్కాల రవి తదితరులున్నారు.

# విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

*భువనగిరి ,మార్చి 29 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర శర్మ ,ప్రధాన కార్యదర్శి చందోజు శివకుమారాచార్యులు ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట వాసవి నిత్యాన్నదాన సత్రంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హరికీర్తి అమరేశ్వర శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరేశ్వర శర్మ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాడిపంటలు అభివృద్ధి చెంది అన్ని విధాలుగా ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నారు. జిల్లా అధ్యక్షులు రాజేశ్వరశర్మ మాట్లాడుతూ విశ్వా వసు నామ సంవత్సరం అనగా విశ్వ వసు అనగా ప్రజలు ప్రేమ మైత్రితో కలిసిమెలిసి ఉంటారని ,ఈ సంవత్సరం ప్రజలలో ప్రేమాభిమానాలు పెరిగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని చెప్పారు .అదేవిధంగా ఈ సంవత్సరం ధూప దీప నైవేద్య అర్చకులు అందరికీ కూడా ప్రేమ అభిమానాలు పెరిగి పరస్పరం అన్యోన్యంగా కొనసాగాలని ,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అర్చకుల పట్ల కూడా ప్రేమాభిమానం చూపిస్తూ అర్చకుల అభివృద్ధికి పాల్పడాలని కోరారు



. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందోజు శివకుమారాచార్యులు, రాష్ట్ర సంఘం ప్రతినిధులు మహిళ కన్వీనర్ విశాలాక్షి ,జిల్లా కోశాధికారి నిమ్మల అమలేశ్వర్, సహాయ కార్యదర్శి తిరుమల కిషోర్ ,వివిధ మండలాల అధ్యక్షులు నారాయణమ్ మణికంఠ శర్మ, ప్రతాపురం వేణుగోపాలచార్యులు, రామడుగు మణికంఠ శర్మ ,పోగులకొండ ఆదిత్య శర్మ ,అర్చకులు వేదాటి విక్రమ్ శర్మ ,లక్కవజ్జుల పాండురంగ శాస్త్రి ,వేదాటి సత్యనారాయణ శర్మ ,జూలపల్లి వీరభద్రయ్య స్వామి, ఆకుల కోటేశ్వర్ ,పార్నంది రామ్మూర్తి శర్మ ,మంగవెల్లి చైతన్య చార్యులు, గట్టు పాండు, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బెజుగం సంతోష్ కుమార్ పాల్గొన్నా

## రాయరావుపేటలో అక్రమ మట్టి తవ్వకాలను ఆపాలి

*బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని రాయరావుపేట గ్రామంలో గల సర్వే నెంబర్ 30, 31 లలో 24 ఎకరాల అసైన్మెంట్ భూమిలో అక్రమంగా మట్టి తవ్వి తీసుకువెళ్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని, మట్టి తవ్వకాలను ఆపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా మైనింగ్ ఏడీ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ లావణ్య కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 4050 సంవత్సరాల క్రితం ఆరుగురు గొర్ల కాపరులకు ఒక్కొక్కరికి నాలుగు ఎకరాల చొప్పున గొర్లు, మేకలు మేపుకోవడానికి అప్పటి ప్రభుత్వం అసైన్మెంట్ భూమి పట్టాలు ఇస్తే అట్టి భూమిని గొర్లు మేకలతో మేపకుండా మట్టి మాఫియాతో కుమ్మక్కై మట్టిని అమ్ముకుంటున్నారని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మోట కొండూరు మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు పాల్గొన్నారు

## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

*.నూతనకల్.. మార్చి 29 ప్రభాతవార్త..*



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి లు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ప్రారంభం రోజు (యుగాది) ఉగాది పండుగను జరుపుకుంటామని, కొత్త సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లెలా ఆ భగవంతుడు అందరికీ వరాన్ని ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు.

## ఉగాది పచ్చడ సేవించిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి మార్చి 29 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ గృహంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందల సామేలు ఉగాది పచ్చడి సేవించారు అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ విశ్వాసు నామ సంవత్సరం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము రైతులు ప్రజలు విద్యార్థులు యువకులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆ భగవంతుని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ జమిలాల్ మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేశ్ కందుకూరి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతుల సంక్షేమానికి పాలకవర్గం కృషి

*తుంగతుర్తి.మార్చి 29 ప్రభాతవార్త*



రైతుల సంక్షేమానికి రైతు సేవా సహకార సంఘం అభివృద్ధికి ఎంతోకృషి చేస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని, సెప్టెంబర్24 నుంచి మార్చి25 వరకు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు రూ.8 కోట్ల 17 లక్షల లావాదేవీలు నిర్వహించడం జరిగిందని, రైతులకు రుణమాఫీ కింద రూ.5కోట్ల 30 లక్షలు మాఫీ చేయడం జరిగిందని, 246 మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగాల్సి ఉందని, సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఇప్పటివరకు 10వేల బస్తాల యూరియా అందజేయడం జరిగిందని, 596 బస్తాల యూరియా నిల్వ ఉన్నట్లు తెలిపారు. రైతులకు యూరియా, రుణమాఫీ, రుణాల విషయాల్లో ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేసిన సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎండీ.మజీద్, పెండెం యాదగిరి, కాకులారపు బిక్షం రెడ్డి, ఎనగందుల రామచంద్రు, ఈదప్ప, ఎడ్ల ఎల్లయ్య, రేగటి పూలమ్మ, రామనర్సమ్మ, సొసైటీ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీకి అన్ని ఏర్పాట్లు

*సిద్ధంతిరుమలగిరి మార్చి 29 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని 20 రేషన్ షాపులు కలవు. రేషన్ కార్డుల సంవఖ్య 11222 మరియు 224509 కిలోల చొప్పున తేదీ1 నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. తాసిల్దార్ హరిప్రసాద్ తెలిపారు కావున అందరు రేషన్ కార్డు వినియోగదారులు వినియో గించవలసిందిగా ఆయన కోరారు.

## రంజాన్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే.

*తిరుమలగిరి మార్చి 29 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కేంద్రంలోని పాత గ్రామంలో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పాల్గొన్నారు తిరుమలగిరి ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొని ఆయన మాట్లాడుతూ కుల మతాల కు ప్రతీక ఇఫ్తార్ విందని అన్నారు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు 40 రోజుల పాటు ఎంతో పవిత్ర గా ఉపవాస దీక్షలు చేసి రంజాన్ శుభదినాన్ని జరుపుకుంటారన్నారు అందరూ కుల మతాలకు అతీతంగా ఉండాలని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వై నరేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేశ్ జమిలాల్ కందుకూరు లక్ష్మయ్య నాయన కృష్ణ రషీద్ గజ్జి లింగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

*మోత్కూర్ మార్చి 29 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. శనివారం ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, దామ రోజు సత్యనారాయణ చారి, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కూరెళ్ల యాదగిరి, మండల కార్యదర్శి మహేశ్వర వెంకన్న, గోడిషాల శీను, ఈ శ్రీను, దేవారం వీర మల్లయ్య, కందుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ లో వినూత్న ఉగాది

*మోత్కూర్ మార్చి 29 ప్రభాతవార్త*

మోత్కూరు ఇక్కడ తెలుగు నూతన సంవత్సరానికి వినూత్న స్వాగతం...షడ్రుచులతో పోటీగా మద్యం ఏరులై పారుతుందిక్కడ పంచ భక్ష్య పరమాన్నాలతో కోడి పొలావ్, మాంసం కూర ఘుమఘుమలు పొలిమేరలు దాటుతాయ్...ఉగాది పండుగ పూట మోత్కూరు పెద్ద బడిలో యువతీ యువకులు దిక్కులు పిక్కటిల్లేలా చేసే ఓ లింగా! ఓ.. లింగా నామస్మరణకు వసంత కోకిల సైతం వంత పాడాల్సిందే!చల్లగా చూడు తల్లీ ముత్యాలమ్మ అంటూ... మోత్కూరు సమర్పించే చలి బోనం.. ఏడాదంతా శ్రీ రామరక్షే!వెండి కన్నులు ఒడి బియ్యం, కల్లు కావడి లతో మశూచి కి వేయి కళ్ళ బోనంతో.. మొక్కులు తీర్చుకునే గొప్ప నైన వేడుక మోత్కూరు ఉగాది. తర తరాల సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న గ్రామ పెద్దల తీరు కొత్త ఊపు తెచ్చే యువత జోరు ఆట, పాటలతో బోనమెత్తే మోత్కూరు ఆడ బిడ్డల తీరు చూసి తీరాల్సిందే పండుగ చేసి తీరాల్సిందే!

## ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*రామన్నపేట, మార్చి 29 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఆ పార్టీ నాయకులు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల శాఖ బాధ్యులు మీర్జా ఫసల్ బేగ్ పట్టణంలోని సుభాష్ సెంటర్లో కేకులు కట్ చేసి పార్టీ అభిమానులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి నకరికంటి గణేష్ తో కలిసి ఫసల్ బేగ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. . ఉపాధి హామీ అవకాశాలు సృష్టించడంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రపంచంలో వస్తున్న టెక్నాలజీని పరిచయం చేసే దిశగా యువతను ముందుకు నడిపించి ఉద్యోగ అవకాశాలు సృష్టించి తద్వారా వచ్చే సంపాద తో అభివృద్ధి పనులు చేయడంలో తెలుగుదేశం పార్టీ తర్వాతనే మిగిలిన పార్టీలు నేర్చుకున్నాయి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, బొబ్బిలి నరసింహ, బోగారం మాజీ సర్పంచ్ రాపోలు బలరాములు, నరసింహ, పోచబోయిన మల్లేశం, గాదె జానీ, కురుమ మహేందర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇంకా అసంపూర్తిగానే

**-నిధుల లేమితో ఆగిన పనులు**
**-స్థలసేకరణలకే పరిమితమైన 100 పడకల ఆసుపత్రి**
**-కొరవడిన అధికారుల పర్యవేక్షణ**
**-కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న నిర్లక్ష్యం**
**-టెండర్లకే పరిమితం అవుతున్న ఇరిగేషన్ నిధులు**
**-ముందుకు సాగని సంక్షేమ అభివృద్ధి పనులు**

భువనగిరి, ప్రభకాతవార్త :



కోట్లాది రూపాయలు వెచ్చించి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు శిలాఫలకాలకే పరిమితం అవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో నేతలు మారుతున్నా ... జిల్లా ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదని కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గుత్తేదారుల నిర్లక్ష్యం ... అధికారుల అలక్ష్యం ... భూ సేకరణలో అంతులేని జాప్యంతో యేండ్లు గడిచిపోతున్నా ... అభివృద్ధి పనులు మాత్రం మూడు అడుగులు ముందుకు .. ఆరు అడుగులు వెనకకు అన్న చందంగా మారుతున్నాయి. ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో చేపట్టాల్సిన వంతెనలన్ని శంకుస్థాపనలకే పరిమితం అవుతే కొన్ని పనులు నిధుల లేమితో అర్ధాంతరంగానే పనులు ఆగిపోయాయి. పనులు ప్రారంభించి యేండ్లు గడిచిపోతున్నా బీబీ నగర్ మండలం పోచంపల్లి మండలాల మధ్య మూసీ వాగుపై నిర్మించతలపెట్టిన రుద్రవెల్లి వంతెన నిర్మాణ పనులు నిధుల లేమితో పిల్లర్ల దశలోనే ఆగిపోయాయి. ప్రధానంగా మూసీ నదిపై బీబీ నగర్, పోచంపల్లి మధ్య రుద్రవెల్లి జూలూరు వద్ద కొత్త వంతెన నిర్మాణానికి నాబార్డ్ స్కీం కింద 2017లో 8.5కోట్ల నిధులను మంజూరు చేసింది. యేండ్లు గడిచిపోతున్నా గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో ఇటీవల అంచనా వ్యయాన్ని 10.80కోట్లకు పెంచినా పనుల ప్రగతి మాత్రం ముందుకు సాగడం లేదు. ఆలేరు నియోజకవర్గంలోని కొలనుపాక నుంచి బచ్చన్నపేట వెళ్ళే రోడ్డుమార్గంలో పెదవాగుపై లో లెవెల్ కాజ్వేపై వంతెన నిర్మాణానికి 4.5కోట్లతో చేపట్టే పనులకు అక్టోబర్ 6,2023న శంకుస్థాపన చేసినా పనులు ముందుకు సాగడం లేదు. దీంతో ఆ దారిన గుండా వచ్చే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇటీవల వాగులోకి గోదావరి జలాలను వదలడంతో కాజ్వేపై నీటి ప్రవాహం ఉధృతంగా మారి రెండు నెలల్లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెంది పలువురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డ వంతెన నిర్మాణ పనులపై సంబంధిత అధికారులు దృష్టిసా రించకపోతున్న తీరుపట్ల స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు.

**-ముందుకు సాగని సాగునీటి కాల్వలు**

సాగునీరు లేక ఎడారిగా మారిన జిల్లాను సస్యశ్యామలంగా మార్చాలని కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా .. అధికారుల అలసత్వంతో కాలువ నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. ఒకవైపు నిధుల లేమి మరోవైపు గుత్తేదారుల నిర్లక్ష్యం అధికారుల అలక్ష్యం తోడు అవ్వడంతో ఆశించిన స్థాయిలో పనులు ముందుకు సాగడం లేదు. శ్రీకొమరవెల్లి మల్లన్నసాగర్ నుంచి ములకలపల్లి (ప్యాకేజీ -15) నుంచి బస్వాపురం రిజర్వాయర్ వరకు (ప్యాకేజీ -16), నృసింహాస్వామి రిజర్వాయర్ కొండపోచమ్మసాగర్ కింద తుర్కపల్లి కెనాల్, ఎం.తుర్కపల్లి కెనాల్, రావులపోలు నీటికెనాల్ పూర్తి అవుతే యాదాద్రి జిల్లాలో రూ.3,25,937 ఎకరాల విస్తీర్ణం సాగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా సాగునీటి వనరులపై దృష్టి కేంద్రీకరించి కోట్లాది రూపాయలను మంజూరు చేస్తున్న పనులు మాత్రం టెండర్‌లకే పరిమితం అయ్యాయి.

**-పునాదులకే పరిమితమైన ఇండిగ్రేటెడ్ మార్కెట్**

కోట్ల రూపాయలు మంజూరు అయ్యి స్థల సేకరణ జరగక యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు మున్సిపాలిటీల్లో సమీకృత మార్కెట్‌యార్డుల నిర్మాణాలు పునాదులకే పరిమితం అయ్యాయి. ఆలేరు, చౌటుప్పల్, మోత్కూరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రాల్లో సమీకృత మార్కెట్‌యార్డు నిర్మాణాలు నిధుల లేమితో పనులు అసంపూర్తిగానే ఆగాయి. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 90 శాతం పనులు పూర్తి అయిన తుది మెరుగులు దిద్ది వినియోగంలోకి తీసుకురావాల్సి న అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.



**-వాసాలమర్రిలో గంపెడ సమస్యలు**

గత ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వాసాలమర్రి గ్రామాన్ని దత్తతగా తీసుకున్న ఆశించిన స్థాయిలో రూపురేఖలు మారడం లేదు. మాజీ సీఎం కేసీఆర్ వాసాలమర్రిని దత్తత తీసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని నవంబర్ 01,2020న గ్రామసభ నిర్వహించి గ్రామ అభివృద్ధిపై రూ.150కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అయినా అభివృద్ధి ఆశించిన స్థాయిలో ముందుకు సాగని వాతావరణం కనిపిస్తుంది.

**-పుణ్యక్షేత్రంలో వేటాడుతున్న ప్రధాన సమస్యలు**

కోరికలు కోరికలు తీర్చే శ్రీయాదగిరి లక్ష్మీనరసింహాస్వామి వారు కొలువై ఉన్న పుణ్యక్షేత్రం పరిధిలో సమస్యలు కొట్టుమిట్టాడుతూనే ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్మీనరసింహాస్వామి వారి సన్నిధి రూపురేఖలు మార్చాలని లక్ష్యంతో సుమారుగా రూ.1200కోట్ల నిధులను మంజూరు చేశారు. యేండ్లు గడిచిపోతున్నా వంతెన నిర్మాణ పనులతో పాటు ఇతర అభివృద్ధి పనులు నిధుల లేమితో అసంపూర్తిగానే ఆగిపోయాయి. కోట్లాది రూపాయలతో నిర్మించతలపెట్టిన మెడికల్ కాలేజీ సైతం స్థల సేకరణకే పరిమితమైంది.

# దేశంలోనే అద్భుతమైన పథకం సన్న బియ్యం పంపిణీ

## ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపరచడమే లక్ష్యం
## 3.10 కోట్ల లబ్ధిదారులకు ఉపయోగం
## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నేరేడుచర్ల మార్చి 29 ప్రభాతవార్త

దేశంలోనే అన్ని పథకాలు కన్నా అద్భుతమైన పథకాన్ని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాదఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు, ఆయన శనివారం సాయంత్రం నేరేడుచర్లలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 30న హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే ప్రారంభించనున్న సన్నబియ్యం పథకం కార్యక్రమం విజయవంతం కోసం ఏర్పాటుచేసిన నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణ రాష్ట్రంలో దొడ్డు బియ్యం పంపిణీ జరిగిందని, దీని ద్వారా 89 లక్షల కార్డులకు గాను 2.81 కోట్ల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 10665 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు, ఈ దొడ్డు బియ్యం పంపిణీ తో లబ్ధిదారులు 80 నుండి 85 శాతంవరకు ఉపయోగించకుండా పక్క దారులకు వెళ్తున్న విషయం విధిత మేనని, ఈ వ్యవస్థను మెరు గుపరచ డం కోసం ప్రతి ఒక్కరూ కడుపునిండా భోజనం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తుందని పేర్కొన్నారు, ఈ సన్న బియ్యం పథకంలో రాష్ట్రంలో3.10 లబ్ధిదారులకు ఉపయోగపడుతూ సుమారు 80 శాతం మంది లబ్ధిదారులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, ఈ పథకం హుజూర్ నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా ప్రారంభించే సమావేశానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ సమావేశానికి నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, గరిడేపల్లి, పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, నారపరాజు సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ ఎంపీపీలు భుక్య గోపాల్, పైడిమరి రంగనాథ్, మాజీ జెడ్ పి టి సి రాపోలు నరసయ్య, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరుసత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాలోత్ మోతిలాల్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నక్క రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికం రమేష్, బెల్లంకొండ నరసింహారావు, సప్పిడి నాగిరెడ్డి, బైరెడ్డి జితేందర్ రెడ్డి, రణపంగ నాగయ్య, చింతమల్ల సైదులు, యామిని వీరయ్య, కొణతం సీతారామరెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు



మేళ్లచెరువు మార్చి 29 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో శనివారం సందర్భంగా శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాథుని రంగభట్టరాచార్యులు,సుదర్శనం ప్రసాదాచా ర్యులు,మోహనకృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్ర వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 350 మందికి అన్నదానం



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 29, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణానికి చెందిన వాసవి, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యంలో శని వారం అమావాస్య సందర్భంగా స్థానిక దాతల సహకారంతో 350 పేదలకు, ప్రజలకు అన్నదా న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపా రావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు, కోశాధి కారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి ఝాన్సీ రాణి, కార్యదర్శి తిపిరి శెట్టి ప్రవ ళిక, వాసవి క్లబ్ సభ్యులు ఓరు గంటి నాగేశ్వర రావు దాస నాగే శ్వరావు, పోలిశెట్టి వెంక టేశ్వర్లు, మట్టపల్లి శ్రీమన్నారాయణ, ఉ ప్పల రమేష్, కనమర్ల పూడి మురళి, భూపతి వీరేశం, వెచ్చ మాధవ్, తిపిరిశెట్టి హరీష్ ఉప్పలంచు సతీష్, బూరుగు శ్రీనివాసరావు, అత్తులూరి నర సింహారావు, స్వామి గోపి, చేపూ రి లక్ష్మణ్ (వీడియో) గుడిపాటి ప్రవీణ్, ఆరేటి వెంకటలక్ష్మి మ్మ, చల్ల నిత్యశ్రీ, భూపతి శృతి, చేపూరి పావని, చిలంచర్ల గీత, భూపతి వరలక్ష్మి మ్మ, గుడిపాటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం ఆవిర్భావంతోనే పేదలకు స్వాతంత్రం



**గరిడేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించడంతోనే పేదలందరికీ స్వాతంత్రం లభించిందని టిడిపి హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. గరిడేపల్లి లో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యపడిందన్నారు. గతంలో పాలకులు తెలంగాణ ప్రాంతాన్ని విస్మరిస్తే ఎన్టీఆర్ చంద్రబాబులు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలను ఆదుకున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ఈ ప్రాంతంలో విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. తెలంగాణలో మిగులు బడ్జెట్ ఉందంటే దానికి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి కారణమన్నారు. అణగారిన వర్గాల పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు కీసర నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చెల్లా వంశీ, పార్లమెంట్ నాయకులు పోలగాని సురేష్ గౌడ్, ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు రవి నాయక్, హుజూర్నగర్ పట్టణ నాయకులు తమ్మిశెట్టి రాములు, నాయకులు మామిడి వెంకన్న గౌడ్, నరసింహ, రాములు తదితరులు పాల్గొన్నారు

## పద్మావతికి మంత్రి పదవి ఇవ్వాలి

**నడిగూడెం, మార్చి 29, ప్రభాతవార్త:**



కోదాడ శాసనసభ్యులు నలమాధ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరము కృషి చేస్తున్న పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వడానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. నేడు హుజూర్నగర్ లో జరిగే సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పదవి విషయమై ప్రకటన చేయాలన్నారు. తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు ఓ దిక్సూచిగా చూపించేందుకు నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తుంది అన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**తుర్కపల్లి, మార్చ్ 29 ప్రభాతవార్త** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి వెళ్లాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జ్ బొజ్జ సంధ్య రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటి అమలుపరుస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతున్నారని అన్నారు. తుర్కపల్లి



మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరూ అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం, మరోకవైపు అభివృద్ధి చేస్తున్నారని, మన గ్రామాల్లో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా అధికారులతో, మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కరింప చేస్తానని అన్నారు. ఉగాది తర్వాత బీర్ల ఫౌండేషన్ సేవలు ప్రారంభిస్తామని అన్నారు. గ్రామాల్లో పనిచేసే కార్యకర్తలని జడ్పిటిసిలుగా, సర్పంచులుగా ,ఎంపీటీసీలుగా గెలిపించే బాధ్యతను తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ఢిల్లీలో చేస్తున్నారు, మనం గల్లీలో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిసెట్టి నర్సింలు, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్,, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,నాయకులు పలుగుల శ్రీనివాస్, నిఖిల్ గౌడ్, సోన్నాయిల రఘు, పాంగల బాలకృష్ణ పని గట్ల సుదర్శన్, రాజారాం నాయక్ , సోమోల వెంకటేశం, బోరేడ్డి మహిపాల్ రెడ్డి, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కూలీల శ్రమను దోపిడీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**గరిడేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త :** ఉపాధి హామీ కూలీల శ్రమను కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు ఆరోపించారు. మండలంలోని పొనుగోడు గ్రామ శివారులో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలము కావడంతో ఎండలో కూలీలు పనిచేస్తున్నారని అలాంటి కూలీలకు సరైన కూలీ డబ్బులను ప్రభుత్వం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. ఉపాధి కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా 700 రూపాయలు ఇవ్వాలని అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ఈ ఏడాది ప్రభుత్వం కేవలం ఏడు రూపాయలు పెంచి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రోజుకు 700 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేస్తే కేవలం ఏడు రూపాయలు పెంచడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.



నిత్యవసర వస్తువుల ధరలను కట్టడి చేయలేని కేంద్ర ప్రభుత్వం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను చట్టబద్ధత కల్పించలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం తప్పుడు సర్వే చేయించి దేశంలో నరేంద్ర మోడీ నెంబర్ వన్ గా కీర్తించబడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉపాధి కూలీ కూడా రాష్ట్రానికి తీరుగా చెల్లిస్తున్నారని హర్యానాలో 400 రూపాయలు ఉండగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో కేవలం 307 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే చట్టం అని ఊకదంపుడు మాటలు చెబుతున్న బిజెపి వారు ఉపాధి కూలీలకు చెల్లిస్తున్న వేతనం రాష్ట్రానికి తీరుగా ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ సభ్యులకు ఇష్టం వచ్చిన రీతిగా జీతాలు పెంచుకుంటూ విలాసవంతమైన భవనాల్లో నివసిస్తున్నారని, లగ్జరీ కార్లలో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. నెలకు 350 చెల్లిస్తే నెల అంతా ఉచిత ఫోన్ కాల్ సౌకర్యం ఉన్నప్పటికీ నెలకు పదివేల రూపాయల ఫోన్ బిల్లులను ప్రభుత్వం ప్రజా ప్రతినిధులకు అప్పనంగా ప్రజల సొమ్మును దోచుపెడుతున్నారని ఆరోపించారు. దేశంలో అత్యంత పేద వర్గాలైన ఉపాధి కూలీలకు మాత్రం సంవత్సరానికి ..7 పెంచి ఏదో దేశాన్ని ఉద్ధరిస్తున్నట్లుగా ఫోజులు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కొలతలతో సంబంధం లేకుండా ఉపాధి కూలీలకు రోజుకు 700 రూపాయలు వేతనంతో పాటు ఏడాదికి 200 రోజులు పని దినాలను కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్, బెక్కం నాగయ్య, పిట్ట సైదులు, పిట్ట మట్టమ్మ, బెక్కం రత్తమ్మ, పర్సనబోయిన ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు



**మునగాల మార్చి 30 ప్రభాతవార్త** మునగాల మండల కేంద్రంలో ఉత్తం పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు తోగటి వేలాద్రి హైమావతి దంపతులు కుమారులు రఘు మనోహర్ ఆధ్వర్యంలో శనివారం మజీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు తోగటి వేలాద్రి మాట్లాడుతూ ముస్లింలు ఉపవాస దీక్షలు చేసి ఐక్యతను చాటుతున్నారని అన్నారు. రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు . మతసామరస్యానికి ప్రతీకైన పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు జానీ మియా గౌస్ నజరుద్దీన్ సైదా కాజామియా రాయల కృష్ణ ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## మాసాయుపేటలో ఇఫ్తార్ విందు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం శనివారం సాయంత్రం మాసాయిపేట కాంగ్రెస్ పార్టీ నాయకుడు కళ్లెం జాంగిర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట రంజాన్ మాసం ఇఫ్తార్ విందులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవీ ఘనవిజయం

### -బీఆర్ఎస్‌కేవీ అధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి ఎన్నిక

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో జరిగిన కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవీ, బీఎంఎస్ కూటమి ఘన విజయం సాధించింది. సీఐటీయూపై 30 ఓట్ల మెజారిటీతో విజయం బాహుటా ఎగురవేసింది. బీఆర్ఎస్ కేవీకు మొత్తం ఎన్నికల్లో 390 ఓట్లకు గాను



209 ఓట్లు రాగా సీఐటీయూకు 179, హెచ్ఎంఎస్ 01,బీఎంఎస్: 01 ఓట్లు రావడంతో సీఐటీయూపై 30 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. దీంతో బీఆర్ఎస్‌కేవీ కార్మికులు విజయోత్సవ వేడుకలు మిన్నంటాయి.



అధ్యక్షుడిగా పోటీ చేసిన మహేందర్‌రెడ్డి గెలుపొందడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.

## జూట్ బ్యాగుల తయారీలో ఆదర్శంగా నిలుస్తున్న మహిళ

### -రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన రమ్య

*నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త*

ఆమె ఒంటరి మహిళ తల్లిదండ్రులతో ఉంటూ స్వయం కృషితో ఎదగాలనే లక్ష్యంతో ముందుకు పోతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది. వివరాల్లోకి వెళితే మాదన్నపేట గ్రామానికి చెందిన వివాహిత మాచర్ల రమ్య ఒంటరి మహిళగా ఉంటూ డ్వాక్రాగ్రూపులో చేరి స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో తోటి మహిళలతో ముందుకు నడుస్తోంది. ఈ క్రమంలో జూట్ బ్యాగుల తయారిపై మక్కువ పెంచుకుంది. జూట్ బ్యాగులను తయారు చేయడమే కాకుండా మరికొంత మందికి ఉపాధి కల్పిస్తుంది. ఈ క్రమంలో ఈ నెల 25 నుంచి 27 వరకు వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎఫ్‌పిఓ మేళ సందర్భంగా రమ్య జూట్ బ్యాగులను



ప్రదర్శించింది. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో పాటు స్వయం ఉపాధితో తయారైన వస్తు ప్రదర్శనను ఇందులో పెట్టారు. కాగా రమ్య జూట్ బ్యాగుల స్టాండ్‌లను ఏర్పాటు చేసి తయారి విధానం మార్కెటింగ్, జూట్ బ్యాగుల తయారి ద్వారా వచ్చే ఆదాయ వ్యయాల గురించి అధికారులకు విపులీకరించింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలువగా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఇందుకు గాను రమ్యను జిల్లా కలెక్టర్ సత్యశారదతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, నర్సంపేట డివిజన్ వ్యవసాయ అధికారి దాంరెడ్డిల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ ప్రదర్శనలో 45 స్వయం సహాయక సంఘాలు పాల్గొనగా రమ్య మొదటి స్థానంలో నిలువడం ఎంతో అభినందనీయమని అధికారులు అభినందించారు.

## వేడుకకు సిద్ధమైన శివకేశవ ఆలయాలు

*నల్లబెల్లి, మార్చి 29, ప్రభాతవార్త*

తెలుగు సంవత్సరాది ఉగాది విశ్వావసు సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శివకేశవ ఆలయాలు ఉగాది వేడుకల కోసం సిద్ధమయ్యాయి. మండలంలోని పలు గ్రామాలలో ఆంజనేయస్వామి దేవాలయాలతో ఆయా గ్రామాల్లో శివకేశవ ఆలయాలు పంచాంగ శ్రవణం, ఆదాయ వ్యయాలు తెలుసుకునేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా వాటి కోసం దేవాలయ నిర్వాహకులు, పంచాయతీ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర దేవాలయంతో పాటు శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభయాంజనేయస్వామి దేవాలయాల్లో పంచాంగ



శ్రవణాలు నేడు నిర్వహించబడుతాయని దేవాలయ శాశ్వత రాజపోషకులు, దేవాలయ పూజారులు కొండ కృష్ణస్వామి, పెందోట మురళిమోహనవార్యులు దేవాలయ కమిటి నిర్వాహకులు తదితరులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు



వారు తెలియజేశారు. మొత్తంగా మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ కోసం ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకు బందుమిత్ర సమేతంగా సిద్ధమయ్యారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్‌విందు

*ఖానాపురం, మార్చి 29, ప్రభాతవార్త*

ఇఫ్తార్ మత సామరస్యానికి ప్రతీక అని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన హజర్ ముస్లింసోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయగా విందులో పాల్గొన్న ప్రకాష్‌రావు మాట్లాడుతూ హిందుముస్లిం బాయి బాయి అని రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఎంతో నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టారని, మండలంలోని ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు బోడ పులు భారతి, కవిత రామస్వామి, సొసైటి మాజీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి



వెంకటరామ్‌నర్సయ్య, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, మాజీ ఉపసర్పంచ్ మేడిద కుమార్, బొప్పిడి పూర్ణ, నాగార్జున రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ ఉద్యోగుల సేవలను గుర్తించాలి

### -సి.ఎచ్ మురళీ కృష్ణ డిపో మేనేజర్



*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ఆర్టీసీ లో సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించి, రిటైర్మెంట్ అవుతున్న ఉద్యోగులను గౌరవించుకోవడం మన భాధ్యత అని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి.ఎచ్. మురళీ కృష్ణ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట డిపో లో రిటైర్మెంట్ అవుతున్న డ్రైవర్లు టి. మల్లయ్య, ఎస్ బాల్ రెడ్డి, కండక్టర్లు డి రామస్వామి, ఎం. ముత్యాలు దంపతులను శాలువా , మెమెంటో లతో డిపో మేనేజర్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:-*

మున్సిపల్ కేంద్రంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉగాది పచ్చడి భక్షాలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు, ప్రిన్సిపాల్ విశ్వనాథ్, డైరెక్టర్ వంగూరు స్వాతి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు



*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:-*

మున్సిపల్ కేంద్రంలోని టిడిపి పట్టణ అధ్యక్షులు బైరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ఆంజనేయులు, భారత భూషణ్, గంజి కృష్ణ, కుక్కల మహేష్, వేముల వాసుదేవ్,ఈపూరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాబాలో కుళ్ళిన కోడిమాంసం విక్రయం..!

*రఘునాథపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలోని హనుమకొండ-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన గల ఆర్ఆర్ దాబాకు ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన ఓ కస్టమర్ శనివారం మధ్యాహ్నం దాబాకు వెళ్లి చికెన్ ఆర్డర్ ఇవ్వగా హోటల్ నిర్వాహకులు తెచ్చిన కుళ్ళిన కోడి మాంసాన్ని చూసి ఆ కస్టమర్ కంగుతిన్నాడు. అసలే ఓ వైపు చికెన్ తింటే లేనిపోని వైరస్లు వస్తున్నాయని ప్రజలు భయాందోళన చెందుతున్న క్రమంలో హోటల్ నిర్వాహకులు ఇలా కుళ్ళిన మాంసాన్ని వడ్డిస్తున్న తీరుపై పలువురు విస్మయం వ్యక్తంచేశారు. మండలకేంద్రంలోని హోటళ్లపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టకపోవడం వల్లే హోటల్ యజమానులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని మండల ప్రజలు మండి పడుతున్నారు. వెంటనే దీనిపై సంబంధిత అధికారులు హోటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోని మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.